
రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం


సంపుటి : 06 సంచిక : 01 అక్టోబర్ - 2022 పేజీలు : 68
























# రెడ్డి జాగృతి
రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 06 అక్టోబర్ 2022

**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి
సెల్ : 95330 99999

**సంపాదకులు**

గుర్రం పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి
సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి
సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి
సెల్ : 94945 49806

## రెడ్డి బంధువులకు విన్నపం

మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మాసన పత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/-
3 సంవత్సరాలు - రూ. 1000/-

**మరింత సమాచారం కోసం సంప్రదించండి.**
ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

**REDDY JAGRUTHI SEVA SANGAM**

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439

Printed, Published & Owned By : **SWAPNA**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.

## విషయసూచిక

1. సంపాదకీయ వ్యాసం 04
2. హక్కులకోసం పోటెత్తిన రెడ్ల సమరం 05
3. పట్టువదలని విక్రమార్కుడు - మంకెన 07
4. హ్యాపీ బర్త్‌డే టూ - పట్నం మహేందర్ రెడ్డి 08
5. ఇదే అతిపెద్ద సవాలు 10
6. చరిత్ర మరచిన రెడ్డి మహామనుషులు 11
7. అంతర్జాతీయ వేదికపై రెడ్డితేజం 12
8. సత్తి వెంకట రెడ్డి కన్నుమూత 13
9. తెలంగాణ ఉద్యమ దీపకళిక 14
10. పేద సినీ కళాకారుల భూ విధాత 15
11. నాయిని నరసింహుని యాదిలో... 17
12. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుక 19
13. మహానేత వైఎస్సార్ 24
14. వజ్రోత్సవ స్వాతంత్ర్య భారతం 25
15. ప్రజానాయకుడు చీర్ల జగ్గిరెడ్డి 27
16. గీతలకు పాఠాలు నేర్పిన చిత్రకారుడు 29
17. క్రమశిక్షణ నేర్పాల్సింది అబ్బాయిలకు 30
18. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి 37
19. పాత్రికేయ సమకోణం సోలిపేటరామలింగారెడ్డి 38
20. సాయుధపోరాట ధీరురాలు 40

....ఇంకా మరెన్నో...కథనాలు

Send your Emails to Us
E-mail : reddyjagruthieditor2021@gmail.com

డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

# అణచాలని చూస్తే...మరింత వేగంతో దూసుకొస్తాం...

"మీరు ఊహించినట్లు జరగలేదు...మేము తీసుకున్న పర్మీషన్లు రద్దు అయ్యాయి. అనుకొని ఉంటారేమో ఎవరొస్తారూ రోడ్లమీదకి...ఏం జరుగుతుంది ఈ ఉడత ఊపులకి అని...కానీ, మీ ఆలోచనలన్నీ తలకిందులయి...ప్రతీ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెడ్ల దండు కదిలింది. రాత్రి లేదు, పగలు లేదు... అహోరాత్రాదులు... పల్లె పల్లెలో ఉన్న రెడ్డి బంధువులతో మమేకమవుతూ.ప్రతి కార్యక్రమంలో మా ఆత్మీయుల బలాన్ని కూడగడుతూ సాగిన పోస్టర్ ఆవిష్కరణకే...మా సత్తా ఊహించి ఉంటారు...

హా.. కార్యక్రమం మా ఒక్కరికోసం కాదు..భవిష్యత్తు తరాల కోసం...మీ మెడలు వంచడం కోసం..పాదయాత్రతో మహోన్నత ఆశయాలను సాధించుకున్న మహాత్ముని దండియాత్ర స్ఫూర్తిగా పాదయాత్ర ద్వారా కార్యక్రమాలను, కార్యాచరణను మార్చుకుంటూ...

మన హక్కుల సాధనకోసం చేసే తొలి అంకంగా ఉప్పల్ నుండి జనగాం సభ వరకు జరిగేందుకు గ్రామస్థాయి మండల స్థాయి వరకు ,

గ్రామపంచాయితీ మొదలు జిల్లా స్థాయి వరకు ప్రతీ గ్రామంలోకి మా రెడ్డి జాగృతి టీమ్ సందర్శించి మద్ధతు కూడగట్టుకొని, ప్రశాంతమైన వాతావరణంలో, శాంతి యుతంగా ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన విధంగానే, మీ మాటను నిలబెట్టుకొని రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాదయాత్ర చేయాలనుకుంటే...ఒకప్పటి అసెంబ్లీ ముట్టడి, రెడ్డి సమర భేరికి కదిలివచ్చిన 5 లక్షలపైగా రెడ్డి బంధువులతో నిర్వహించిన కార్యక్రమాల గురించి గుర్తొచ్చి ఉంటుంది.



మేమేం అసాధ్యమైనది కోరడంలేదు... అందని ఆశల కోసం అర్రులు చాస్తున్నామా...? మీరు ఎన్నికలకు ముందు అచ్చొత్తిన ఎన్నికల మ్యానిఫెస్టోలో విషయాలన్నీ గుర్తు తెచ్చుకుంటే...ఈ విషయం అందులో భాగమే కదా...

అయినా ప్రజాస్వామ్య ప్రభుత్వపు నిర్ణయాన్ని గౌరవిస్తూ...మేము మా "ఆత్మగౌరవపు పాదయాత్ర"ను విరమించుకొని, జనగామ సభను శాంతియుతంగా నిర్వహించడానికి సన్నద్ధమయ్యాము.

దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఇచ్చే ర్యాజ్యాంగం మిగిలిన వారికి విస్తర్లేసి భోజనం వడ్డిస్తూ...మమ్ముల్ని మాత్రం చేయి విదిలించినట్లుగా...చూస్తున్నప్పుడు...అందరి ఫీజులు కూడా మేమే చెల్లించి మరి మీకు ఉద్యోగాలను సంపాదించి పెడుతున్నప్పుడు...మరి మా ఓట్ల లెక్కకు మాత్రం 1 కాకుండా 0.25 చొప్పున నాలుగు రెడ్డి ఓట్లను మిగిలిన వారి ఒక్క ఓటుగా ఎందుకు పరిగణించరనేది... నా డౌటనుమానం...ఓ... ఈ అనుమానం ఇప్పటిది కాదు..చదువుకునేప్పుడు పాత పుస్తకాలు ఇచ్చినప్పుడే మొదలయింది. ❊

## హక్కుల కోసం పోటెత్తిన

# రెడ్ల సమర భేరీ మహాగర్జన



నిరు పేద రెడ్ల పక్షాన అనునిత్యం అహర్నిశలు కృషి చేస్తున్న రెడ్డి జాగృతి పోరాట ఫలితమే నేడు సిరిసిల్లలో గౌరవ ఐటీ , పురపాలక మాత్యులు గారి నోటివెంట ముఖ్యమంత్రి గారితో గారితో చర్చించి త్వరలో రెడ్డికార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

రెడ్ల సింహ గర్జన బహిరంగ సభలో ఆగస్టు 15 డెడ్ లైన్ రాష్ట్రంలో ఉన్న మారుమూల గ్రామ రెడ్డి బిడ్డను సైతం ఆలోచింపజేసింది ప్రతి రాజకీయ నాయకుడిని ఎండగట్టింది సానుకూల ప్రకటన చేయకపోతే మమ్మల్ని గ్రామాల్లో అదేవిధంగా నియోజకవర్గాల్లో తిరగనిచ్చే పరిస్థితి లేదు అన్న విషయం తేటతెల్లమైంది.

రెడ్డి సామాజిక వర్గం యొక్క ఆవేదన, ఆవేశం, తిరుగుబాటుకు సిద్ధమవుతున్న వైనాన్ని చూసి ఇంటలిజెన్స్ రిపోర్టు ఆధారంగా నాడు గౌరవం మినిస్టర్ గారి నోటివెంట సానుకూల ప్రకటన. అయినా కార్య రూపం దాల్చే వరకు విశ్రమించి కూడదని రాష్ట్ర నలుమూలల నుంచి ఒత్తిడి. రెడ్ల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వంలో మంత్రిగా ఉండి సాధించలేకపోయారంటూ కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డిపై సంఘీయులు విరుచుకుపడ్డారు.

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్‌లో ఆదివారం జరిగిన 'రెడ్ల సింహ గర్జన'లో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతున్నప్పుడు ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఒక దశలో మంత్రి వ్యాఖ్యలను వేదికపై

ఉన్న రెడ్డి సంఘ నేతలతోపాటు, కార్యకర్తలు, సభకు హాజరైనవారు వ్యతిరేకించినా మంత్రి వాటిని పట్టించుకోకుండా తన తీరున మాట్లాడటంతో సంఘ నేతల్లో అసహనం ఏర్పడింది. దీంతో మంత్రి ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసి వేదికపై నుంచి కిందకి దిగిపోయారు.

మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతున్న తరుణంలో సింహ గర్జన ప్రతినిధి, జడ్పీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ హరివర్ధన్ రెడ్డితోపాటు పలువురు నేతలు పలుసార్లు అడ్డుతగులుతూ 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తన మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, మంత్రిగా ఉండి మీరు ఏం సాధించారని నిలదీశారు.

అదే సందర్భంలో రెడ్డి కులం కోసం చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపైనే వేదికపై చర్చ జరగాలని పట్టుబట్టారు.

ఈ దశలో వేదికపై గందరగోళం ఏర్పడింది. దీంతో మంత్రి వేదికపై ఉన్న నేతలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు.

కాగా, ఈ సందర్భంలో మంత్రి కాన్వాయిపై సదస్సుకు వచ్చిన కార్యకర్తలు మంత్రి వాహనంపై కుర్చీలు, వాటర్ బాటిళ్లను విసిరి గలాటా సృష్టించారు.

ఈ దశలో పోలీసులు, కొంత మంది సంఘీయులు కల్పించుకుని మంత్రి మల్లారెడ్డిని వాహనంలో పంపించివేశారు. ❊

## అధ్యక్ష స్థానంలో విజయసాయిరెడ్డి



రాజ్యసభ ప్యానల్ స్పీకర్‌గా నియమితులైన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయ సాయిరెడ్డి తొలిసారి అధ్యక్ష స్థానం నుంచి సభా వ్యవహారాలను నిర్వహించారు.

గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాజ్యసభ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్యానల్ చైర్మన్ హోదాలో విజయసాయిరెడ్డి ఆ స్థానంలో కూర్చుని బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రతిపక్షాలపై ఈడీ కక్షసాధింపు చర్యలపై కాంగ్రెస్ సహా ఇతర పక్షాలు చేస్తున్న ఆందోళనల మధ్యే ఆయన గంటపాటు ప్రశ్నోత్తరాలను నిర్వహించారు.

ఈ సమయంలోనే ఆందోళన చేస్తున్న విపక్షాల తరఫున మాట్లాడేందుకు సభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గేకు అవకాశం ఇచ్చిన విజయ సాయిరెడ్డి అనంతరం దీనికి బదులిచ్చేందుకు సభాపక్ష నేత పీయూష్ గోయల్‌కు కూడా అవకాశం కల్పించారు.

అయినప్పటికీ ఆందోళనలు తగ్గకపోవడంతో ప్రతిపక్షాలను సముదాయించేందుకు ప్రయత్నించారు. అందరు తమతమ స్థానాల్లో కూర్చోవాలని, సభా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ మొదటిసారి బాధ్యతలు నిర్వర్తించిన విజయ సాయిరెడ్డికి అభినందనలు తెలిపారు. ❊

# పట్టువదలని విక్రమార్కుడు - మంకెన కోటి రెడ్డి

మంకెన కోటి రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ఆయన 2021లో జరిగిన తెలంగాణ శాసనమండలి స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా 'స్థానిక సంస్థల' కోటా టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా గెలిచాడు.



ఎంసీ కోటిరెడ్డి 15 అక్టోబర్ 1959లో తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, బోయగూడెం గ్రామంలో మట్టా రెడ్డి, బుచ్చమ్మ దంపతులకు జన్మించాడు. ఆయన బి.ఎల్, ఎల్.ఎల్.బి పూర్తి చేశాడు.

ఎంసీ కోటిరెడ్డి ఎల్.ఎల్.బి పూర్తి చేసి న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి, 2005లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) గా నియమితులై 7 సంవత్సరాలు పని చేశాడు. ఎంసీ కోటిరెడ్డి 1984లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పని చేశాడు.

ఆయన 1984 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డికి ముఖ్య అనుచరుడుగా ఉన్నాడు.

ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసి 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరాడు. ఎంసీ కోటిరెడ్డి 2018 ఎన్నికల్లో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం తెరాస అభ్యర్థిగా పోటీ చేసిన నోముల నర్సింహయ్యకు మద్దతుగా పని చేసి ఆయన గెలుపులో కీలకంగా పని చేశాడు. 2021లో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే నర్సింహయ్య మరణంతో ఖాళీ అయిన సీటును ఆశించాడు, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోముల భగత్ కుమార్ కు టికెట్ ఇచ్చాడు, ఆయనను గెలిపించుకుని వస్తే ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తానని హామీ ఇచ్చాడు.

నాగార్జున సాగర్ ఎన్నికల్లో నోముల భగత్ గెలవడంతో తెలంగాణ శాసనమండలికి 2021లో జరిగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల స్థానానికి టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆయన పేరును టిఆర్ఎస్ అధిష్టానం 21 నవంబర్ 2021న ఖరారు చేసింది.మం కెన కోటిరెడ్డి టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవంబర్ 23న నామినేషన్ పత్రాలు దాఖలు చేశాడు.

కోటిరెడ్డి 10 డిసెంబర్ 2021లో తెలంగాణ శాసనమండలి కి జరిగిన ఎన్నికల్లో నల్గొండ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాడు. ఆయన 2022 ఫిబ్రవరి 21న శాసనమండలి సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశాడు.

# హ్యాపీ బర్త్‌డే టూ...పట్నం మహేందర్ రెడ్డి

పి.మహేందర్ రెడ్డి తెలంగాణ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆయన ప్రస్తుతం తెలంగాణ శాసనమండలిలో సభ్యుడు.

## వ్యక్తిగత జీవితం

మహేందర్ రెడ్డి వెటర్నరీ సైన్సులో డిగ్రీ పూర్తిచేశాడు. ఇతనికి ఒక కుమారుడు, ఒక కుమార్తె. మహేందర్ రెడ్డి భార్య సునీత 2001-06 కాలంలో రంగారెడ్డి జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్‌గా పనిచేసింది. ఈమె బంట్వారం నుంచి జడ్పీటీసిగా ఎన్నికైంది.

## రాజకీయ జీవితం

పట్నం మహేందర్‌రెడ్డి 1994లో తాండూరు అసెంబ్లీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. ఆయన 1999లో వరుసగా రెండవసారి గెలిచి, 2004లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎం.నారాయణరావు చేతిలో ఓటమి పాలయ్యాడు.

పట్నం మహేందర్‌రెడ్డి 2009లో మాజీ మంత్రి ఎం.మాణిక్ రావు కుమారుడు ఎం.రమేష్‌పై 13205 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి మూడవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 2014 లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి,రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 2019 లో కాంగ్రెస్ కు చెందిన పైలెట్ రోహిత్ రెడ్డి చేతిలో పరాజయం పొందినాడు. ఆయనకు 31 మే 2019లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర సమితి తరపున పోటీ చేసి ఎమ్మెల్సీగా గెలిచాడు. ఆయన ఎమ్మెల్సీగా 19 జూన్ 2019న ప్రమాణ స్వీకారం చేశాడు.

ఆయన ఈ పదవిలో 4 జనవరి 2022 వరకు లో ఉండనున్నాడు. ఆయన 27 జనవరి 2022న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశాడు.

'పాలమూరు ఫార్ములా'తో అధికార టీఆర్ఎస్ రంగారెడ్డి జెడ్పీని కైవసం చేసుకుంది. టీడీపీతో జతకట్టి జెడ్పీ పీఠంపై గులాబీ గుభాళించింది. రంగారెడ్డి జిల్లాలో గెలిచిన ఏడుగురు తెలుగుదేశం జెడ్పీటీసీలు మూకుమ్మడిగా.. టీఆర్ఎస్‌ను బలపరిచారు.

అంతేకాక కాంగ్రెస్ నుంచి ఎన్నికైన వారిలో ఇద్దరు సభ్యులు కూడా అధికారపార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి భార్య సునీతా మహేందర్‌రెడ్డి రెండోసారి జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు.

ఐదేళ్ల పదవీ కాలాన్ని పంచుకోవడానికి పవర్‌షేరింగ్ ఒప్పందాలు కుదుర్చుకున్న కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నాయకత్వాలు క్షేత్రస్థాయిలో జరిగిన సంఘటనతో కంగుతిన్నాయి.

రంగారెడ్డి జెడ్పీని కైవసం చేసుకోవడానికి ఏమాత్రం బలంలేని టీఆర్ఎస్.. ప్రత్యర్థి పార్టీలకు చెందిన తొమ్మిది మంది జెడ్పీటీసీలను తనవైపునకు తిప్పుకుని చైర్‌పర్సన్ పదవిని సునాయాసంగా కైవసం చేసుకుంది.

ఆదివారం ఉదయం వరకు.. కాంగ్రెస్-టీడీపీల కూటమి నుంచే చైర్‌పర్సన్ ఎన్నికవుతారనే ప్రచారం జరిగింది.

పదవీ కాలం పంచుకోవడంలో ఎవరు ముందు, ఎవరు వెనుక అన్నదానిపై సందిగ్ధం ఉన్నా.. టీఆర్ఎస్‌కు జెడ్పీ పీఠం దక్కకుండా చేయాలని రెండుపార్టీల నాయకత్వాలు భావించాయి. కానీ, మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో తనకున్న పాత పరిచయాలను అనుకూలంగా మార్చుకుని వారి ఆశలపై నీళ్లు చల్లారు.

టీడీపీ జెడ్పీటీసీలు ఎవరూ చేజారిపోకుండా ఆయన ముందునుంచీ వ్యూహరచన చేస్తూనే ఉన్నారు. టీఆర్ఎస్‌తో అంతర్గతంగా జరుగుతున్న ఒప్పందం బయటకు పొక్కకుండా జాగ్రత్తపడ్డారు.

టీడీపీకి వైస్ చైర్మన్ పదవి దక్కింది. రంగారెడ్డి జిల్లా పరిషత్‌ను కూడా కైవసం చేసుకోవడం ద్వారా టీఆర్ఎస్ ఎనిమిది జెడ్పీలలో నల్లగొండ మినహా మిగిలిన ఏడింటిలో విజయకేతనం ఎగురవేసింది.

ఖమ్మం జెడ్పీ చైర్‌పర్సన్‌తోపాటు, మండల పరిషత్‌ల ఎన్నికలు హైకోర్టు ఉత్తర్వుల కారణంగా వాయిదాపడ్డాయి. ❉

## రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచ కుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.

2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.

4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.

5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❉

# పెద్దకులాల వారికి ఇది చా...లా పెద్ద సవాలు !

పెద్దకులాల వారి సంఖ్య (శాతం) తక్కువగానే ఉంటుంది. కానీ రాజకీయాల్లో వారికే పెద్దపీట లభిస్తూ ఉంటుంది. ఎందుకు? రెండు శాతం, నాలుగు శాతం ఉండే కులాలకు చెందినవారు.. ఎక్కువ పదవులు ఎలా దక్కించుకోగలుగుతున్నారు? అనేది సాధారణంగా ఒక పజిల్. దీనికి జవాబుగా ఒక వాదన వినిపిస్తుంటుంది.

పెద్ద కులాల వారంటే.. కేవలం సంఖ్యాపరంగా చూస్తే సరిపోదు. పెద్దకులాల వాళ్లు పది మంది ఉన్నా సరే.. చిన్న కులాల వారిని వందలు వేల మందిని ఇన్‌ఫ్లుయెన్స్ చేయగలిగే విధంగా, చేయగలిగేంత బలంగా ఉంటారు. అందువల్లనే పెద్దకులాల వారికి రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇస్తుంటాయి. పెద్దపీట వేస్తుంటాయి.. అనేది ఆ వాదన!

ఆ రకమైన వాదనకు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గ కూర్పు నిర్ణయం ద్వారా చాలా పెద్ద సవాలు విసిరారు. పెద్ద కులాల వారు.. తమ స్థానిక బలాల్ని బట్టి.. చిన్న కులాలకు చెందిన వేల మందిని ఇన్‌ఫ్లుయెన్స్ చేయడం, ప్రభావితం చేయడం నిజమే అయితే.......... ఆ వాదనలో పస ఉంటే జగన్మోహన్ రెడ్డి సర్కారుకు గడ్డు రోజులు తప్పవు.

ఎందుకంటే....ఆయన తాజా మంత్రి వర్గంలో కీలకమైన నాలుగు పెద్ద కులాలకు అస్సలు ప్రాతినిధ్యమే లేదు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, కమ్మ వర్గాల వారికి కేబినెట్ లో చోటు లేదు. ఈ కులాల వారి సంఖ్య తక్కువే అయినా.. 'సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్స్' అనే ట్యాగ్ లైన్ తో వీరు చెలామణీ అవుతుంటారు. వీరి మాటకు నిమ్నకులాల్లో చెల్లుబాటు ఉంటుందని, వీరి మాట మేరకే వారి పరిధిలోని నిమ్న కులాల వారు ఓట్లు వేస్తారని అనుకుంటూ ఉంటారు. ఇలాంటి జాబితాలో రెడ్డి కులం కూడా ఉంటుంది గానీ.. వారికి ఈ కేబినెట్ లో ప్రాధాన్యం బాగానే దక్కింది.

అయితే ఈ రకంగా జగన్ మోహన్ రెడ్డి కేబినెట్ కూర్పు అనేది ఒక లిట్మస్ టెస్ట్. ఇప్పుడు కేబినెట్ లో తిరస్కృతులైన నాలుగు అగ్రకులాల వారు నిజంగానే ప్రజలను ఇన్‌ఫ్లుయెన్స్ చేయగలరా లేదా అనే దానికి ఇది టెస్ట్.

ప్రభుత్వం నిజంగా నిమ్నకులాల వారికి, బలహీన వర్గాల వారికి అనుకూలంగా పనిచేసి, వారి వికాసానికి అనేక నిర్ణయాలు తీసుకుంటే గనుక.. ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న పనులకు ప్రభావితం అవుతారా? లేదా, లోకల్‌గా తమ ప్రాంతాల్లో తమకు తామే పెద్దరికాన్ని ఆపాదించుకుని ప్రభావితం చేయాలని చూసే పెద్ద కులాల వారి మాటలకు ప్రభావితం అవుతారా? అనే సంగతి నిగ్గు తేల్చడానికి ఇది ఒక లిట్మస్ టెస్ట్.

బలహీన వర్గాల వారితో ప్రభుత్వం నేరుగా సంబంధాలు పెట్టుకోగలిగినప్పుడు.. మధ్య దళారీ పాత్రలో ఉండే సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ అవసరం ఉండదు.. అనేది జగన్ నమ్ముతున్న సిద్ధాంతం అనిపిస్తోంది. ఆ సిద్ధాంతం నిజమా కాదా ఇప్పుడే తేలదు. ❊

చరిత్ర రాయని మన అధ్యాయం

# చరిత్ర మరిచిన రెడ్డి మహామనుషులు

తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి (మే 28, 1896 - ఆగస్టు 25, 1953). పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి.

స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం.

తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు.

ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమము ఇతని ఇతర ముఖ్య రచనలు. నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడు . జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు.

తెలుగుజాతికి ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందింది.

1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు లభించింది. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28 న మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇటిక్యాలపాడులో రంగమ్మ, నారాయణరెడ్డి దంపతులకు జన్మించాడు. ప్రతాపరెడ్డి తండ్రి చిన్నతనం లోనే మరణించారు.

అతను చిన్నాన్న రామకృష్ణారెడ్డి వద్ద పెరిగి ఎబియం మిషనరీ పాఠశాలలో ప్రాథమిక విద్యను హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్, మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఎ. చదివాడు.

1916లో మరదలు పద్మావతిని వివాహం చేసుకున్నాడు. సంతానం పదిమందికాగా, ఇద్దరు కుమారులు విగతజీవులు. నలుగురు కుమారులు, నలుగురుపుత్రికల సంతానం.

సురవరం ప్రతాపరెడ్డి తన చదువు పూర్తికాగానే హైదరాబాద్ కొత్వాల్‌గా వున్న రాజబహదూర్ వేంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలోని రెడ్డి హాస్టల్‌కు అతను కోరికపై వచ్చాడు. ఇక్కడ అతను పనిచేసిన దశాబ్ది కాలంలో రెడ్డి హాస్టల్ నిర్వహణను ఒక విద్యాలయంగా

**( తరువాత భాగం 21 వ, పేజీలో )**

# అంతర్జాతీయ వేదికలపై తెలుగువారిఖ్యాతిని నిలబెడుతున్న క్రీడాకారిణి - రెడ్డితేజం"బేబీ రెడ్డి"



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన ఏపీకి చెందిన అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారిణి మురికినాటి బేబి రెడ్డి, పారా ఏషియన్ ట్రాక్ సైక్లింగ్ చాంపియన్ షేక్ అర్షద్, కోచ్ ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఫౌండర్ ఆదిత్య మెహతా

బేబి రెడ్డి స్వస్థలం అన్నమయ్య జిల్లా చెన్నముక్కపల్లె, షేక్ అర్షద్ స్వస్థలం నంద్యాల అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతున్న క్రీడాకారులను అభినందించిన సీఎం వైఎస్ జగన్ జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్రీడలకు మరింతగా ప్రాధాన్యతనిస్తున్నామన్న సీఎం వైఎస్ జగన్.ఇటీవల జరిగిన కామన్వెల్త్ గేమ్స్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో (జూనియర్స్ టీమ్)లో కాంస్య పతకం గెలిచిన బేబి రెడ్డి టీమ్, తాను సాధించిన పతకాలను సీఎం వైఎస్ జగన్‌కు చూపిన బేబి రెడ్డి, జాతీయ స్థాయిలో టీమ్ పరంగా, వ్యక్తిగతంగా పతకాలు సాధించినట్లు సీఎం దృష్టికి తీసుకెళ్ళిన బేబి రెడ్డి, ఇటీవల ఢిల్లీలో జరిగిన పారా ఏషియన్ ట్రాక్ సైక్లింగ్‌లో వెండి, కాంస్య పతకాలు సాధించిన షేక్ అర్షద్.

తాను జాతీయ స్థాయిలో సాధించిన పతకాలను కూడా సీఎంకి చూపిన అర్షద్, అక్టోబర్‌లో ఫ్రాన్స్‌లో జరగనున్న ట్రాక్ వరల్డ్ కప్‌లో పాల్గొంటున్నట్లు సీఎంకి వివరించిన అర్షద్ తమకు ప్రభుత్వం నుంచి సహకారం ఇవ్వాలని సీఎంని కోరిన బేబి రెడ్డి, అర్షద్, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన బేబి రెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,

# ప్రముఖ న్యాయ కోవిదుడు
# సత్తి వెంకట్‌రెడ్డి కన్నుమూత



ప్రముఖ న్యాయ కోవిదుడు, మాజీ అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది సత్తి వెంకట్‌రెడ్డి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో కన్నుమూశారు.

ఆయన వయస్సు 97 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నా రు. వెంకట్‌రెడ్డి అంత్యక్రియలు బుధవారం సా యంత్రం జూబ్లీహిల్స్‌మహాప్రస్థానంలో నిర్వహించను న్నారు.

సత్తి వెంకట్‌రెడ్డి స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా, కవిటం గ్రామం. అక్కడే 1926, ఫిబ్రవరి25నజన్మించారు. 1951లో న్యాయవాది గా ఎన్‌రోల్ అయ్యారు. కొంతకాలం పాటు రాజమండ్రిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు.

అటు తరువాత 1956లో హైదరాబాద్‌కు మకాం మార్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉత్తమ న్యాయవాదుల్లో ఒకరిగా పేరుగాంచారు. 1992-94మధ్య కాలంలో కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, సత్తి వెంకట్‌రెడ్డి అడ్వొకేట్ జనరల్‌గా సేవలు అందించారు.

ఆయన పలు కీలక కేసుల్లో వాదనలు వినిపించారు. ఆయన ముగ్గురు కుమారులు న్యాయవాదులే. వెంకట్‌రెడ్డి అల్లుడు సీవీ మోహన్‌రెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అడ్వొకేట్ జనరల్‌గా వ్యవహరించారు. సత్తి వెంకట్‌రెడ్డి మృతి పట్ల పలువురు న్యాయమూర్తులు, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# తెలంగాణ ఉద్యమ దీపకళిక - ఆల వెంకటేశ్వర్ రెడ్డి

వెంకటేశ్వర్ రెడ్డి 1968, సెప్టెంబరు 30న రఘుపతి రెడ్డి, వరలక్ష్మి దంపతులకు తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ జిల్లా, భూత్‌పూర్ మండలంలోని అన్నసాగర్ గ్రామంలో జన్మించాడు. బిఈ సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు. తండ్రి రఘుపతి గ్రామ సర్పంచ్ గా, సమితి అధ్యక్షుడిగా, జెడ్పీటిసిగా పనిచేశాడు.



వెంకటేశ్వర్ రెడ్డికి మంజులతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కొంతకాలం కాంట్రాక్టర్ గా పనిచేసిన వెంకటేశ్వర్ రెడ్డి తన తండ్రి వారసత్వంతో 2002లో తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాడు. 2006లో జెడ్పీటిసిగా ఎన్నికయ్యాడు. 2011-2013 మధ్యకాలంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడు.

2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా దేవరకద్ర శాసనసభ నియోజకవర్గం నుండి పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పవన్ కుమార్ పై 16,922 ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడు. 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా దేవరకద్ర శాసనసభ నియోజకవర్గం నుండి పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పవన్ కుమార్ పై 16,922 ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడు.

2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై దేవరకద్ర శాసనసభ నియోజకవర్గం నుండి పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డి. పవన్ కుమార్ పై 34,748 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.

చైనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మొదలైన దేశాలు సందర్శించాడు.

జిల్లా దేవరకద్ర, చిన్న చింతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను జిల్లా కలెక్టర్ వెంకట్రావుతో కలిసి వితరణ చేశారు.

అనంతరం దేవరకద్ర పశువుల దవాఖానను సందర్శించి నూతన భవన నిర్మాణం త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. చిన్నచింతకుంట పీహెచ్‌సీకి మెయింటెనెన్స్ కోసం తన సొంతంగా 60 వేల రూపాయలు విరాళంగా దవాఖాన సిబ్బందికి ఎమ్మెల్యే అందజేశారు.

# పేద సినీ కళాకారులకు భూదాత, చేయూత – ప్రభాకర్ రెడ్డి

సినిమాలనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న సినీ కార్మికులకు గూడు కల్పించాలన్న ఆలోచనతో ప్రభాకర్ రెడ్డి దానం చేసిన భూమి విలువ ఇప్పుడు అక్షరాలా 500 కోట్ల రూపాయలు. ఆయన చలవ వల్లే ఇప్పుడు సినీ కార్మికులంతా సొంతిళ్లలో ఉంటున్నారు.

అందుకే మనం గొప్పగా చెప్పుకుంటూ అభిమానించే హీరోల కంటే ప్రభాకర్ రెడ్డి వెయ్యి రెట్లు గొప్పవారు. ఆయన సినిమాల్లో విలన్ కావచ్చు కానీ నిజ జీవితంలో మాత్రం హీరో.



గూడులేక మహానగరంలో అగచాట్లు పడుతున్న , సినీ కళాకారులకు భూదాత, చిత్రపురి కాలనీ నిర్మాత, చేయూతగా నిలచిన, సినీ డాక్టర్, విలన్‌గా పేరు ప్రఖ్యాతులు ఘడించిన రెడ్డి తేజం మన ఎం. ప్రభాకర రెడ్డి గా ప్రసిద్ధులైన డాక్టర్ మందాడి ప్రభాకర రెడ్డి  తెలుగు సినిమా నటుడు, కథా రచయిత.

స్వతహాగా వైద్యుడు అయినా నటన పై గల అనురక్తితో చాలా తెలుగు చిత్రాలలో నటించాడు. కొన్ని హిందీ, తమిళ చిత్రాలలో కూడా నటించాడు. ఎక్కువగా ప్రతినాయక పాత్రలలో నటించాడు.

37 ఏళ్ల కెరీర్‌లో 500కు పైగా సినిమాల్లో నట్టించిన నటుడు, దర్శకుడు, నిర్మాత కూడా. కార్తీక దీపం వంటి అనేక సినిమాలకు కథలను అందించాడు.

ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా చిరంజీవి వరకు కూడా చాలా మంది సినిమాల్లో విలన్‌గానే కాకుండా అనేక పాత్రల్లో నటించాడు ప్రభాకర రెడ్డి. ఈయన కేవలం నటుడు మాత్రమే కాదు అంతకంటే అద్భుతమైన వైద్యుడు కూడా.

ఓ వైపు వైద్యవృత్తితో పాటు నటనలోనూ సత్తా చూపించారు ఈయన. తెలుగు సినీ పరిశ్రమ ఒకప్పుడు మద్రాస్‌లోనే ఉండేది.

90ల మొదట్లో దాన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. దానికోసం ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా చాలా మంది ఎంతో కృషి చేసారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మించడం.. సినిమా హాల్స్ కట్టడం లాంటివి చేసారు. అలాంటి సమయంలో ప్రభాకర రెడ్డి మాత్రం పేద సినీ కళాకారుల కోసం తన 10 ఎకరాల పొలం ఇచ్చేసారు. అది కూడా ఉచితంగా.. అలా కట్టుకున్న కాలనీనే ఇప్పుడు చెప్పుకుంటున్న చిత్రపురి కాలనీ. అందుకే దానికి ప్రభాకర రెడ్డి చిత్రపురి కాలనీ అంటారు.

ఇక్కడ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా నాడు ఆయన 10 ఎకరాలను దానం చేసాడు. అందుకనే హైదరాబాదు లోని మణికొండలో ఈయన స్మారకార్థం డా. ప్రభాకరరెడ్డి చలనచిత్ర కార్మిక చిత్రపురికి ఈయన పేరుపెట్టారు.

ప్రభాకరరెడ్డి, సూర్యాపేట జిల్లా, తుంగతుర్తిలో లక్ష్మారెడ్డి, కౌసల్య దంపతులకు 1935, అక్టోబర్ 8 న జన్మించాడు. తుంగతుర్తిలో ప్రాథమిక విద్యాభ్యాసం

తర్వాత హైదరాబాదులోని సిటీ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివాడు.

1955 నుండి1960 వరకు ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసించాడు. 1960లో గుత్తా రామినీడు దర్శకత్వం వహించిన చివరకు మిగిలేది సినిమాతో చిత్రరంగ ప్రవేశం చేశాడు.ఆ సినిమాలో ఒక మానసిక వైద్యుని పాత్ర పోషించాడు. ఈయన సినీ ప్రస్థానంలో మొత్తం 472 సినిమాల్లో నటించాడు. మంచి విజయాలను సాధించిన పండంటి కాపురం, పచ్చని సంసారం, ధర్మాత్ముడు, గృహప్రవేశం, గాంధీ పుట్టిన దేశం, కార్తీకదీపం, నాకు స్వతంత్రం వచ్చింది వంటి సినిమాలతో పాటు మొత్తం 21 తెలుగు సినిమాలకు కథలను అందించాడు.

1981 – నంది ఉత్తమ నటుడు – పల్లె పిలిచింది చిత్రం లోని నటనకు, 1980 – నంది ఉత్తమ నటుడు – యువతరం కదిలింది చిత్రం లోని నటనకు, 1990లో చిన్నకోడలు సినిమాలో ఉత్తమసహాయ నటుడిగా నంది పురస్కారం అందుకున్నాడు

ఉత్తమ కథారచయితగా గృహప్రవేశం, గాంధీ పుట్టిన దేశం సినిమాలకు నంది పురస్కారాలను అందుకున్నాడు. ప్రభాకరరెడ్డి 1997, నవంబరు 26 తేదీన తన 62వ యేట హైదరాబాదులో మరణించాడు.

హైదరాబాద్ మహానగరంలో సినీ కార్మికుల సగం సంపాదన ఇంటి అద్దెలకే పోతున్నందున వారికి సొంతిల్లు ఉంటే బాగుంటుందని అనుకుని తన పదెకరాల భూమిని దానం చేసేశారు. అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి మరికొంత భూమి కూడా ఇప్పించారు.

చిత్రపురి కాలనీలో డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి పేరును లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది చాలా బాధాకరమని డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కుమార్తెలు ఆవేదన వ్యక్తం చేశారు.


మద్రాస్ నుంచి చిత్రపరిశ్రమ నగరానికి వచ్చేసమయంలో చిత్రపరిశ్రమలో 24 క్రాఫ్ట్‌ల్లో పనిచేస్తున్న వారికోసం ఎంతో శ్రమించి అప్పటి ముఖ్యమంత్రులతో మాట్లాడి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ ఏర్పాటు చేస్తే చిత్రపరిశ్రమలోని పెద్దలు ఎప్పుడు ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ అని చెప్పరని కేవలం చిత్రపురి కాలనీ అనే సంబోధించడం బాధాకరమన్నారు.

చిత్రపురి కాలనీలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆసుపత్రి నెలకొల్పుతామని చిత్రపురి కమిటీకి 2 సంవత్సరాల క్రితం తాము నివేదిక పంపి, తాము ఆసుపత్రి ఏర్పాటు, అనుమతుల కోసం ప్రయత్నాలు సాగిస్తుండగా ఇప్పుడు చిత్రపరిశ్రమలోని ఓ ప్రముఖ వ్యక్తి వచ్చి తాను తన తండ్రి పేరుతో ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని ప్రకటించడం బాధాకరమని, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పేరును పూర్తిగా తొలగించే కుట్రలో భాగంగానే అనుకోవచ్చునని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కుమార్తెలు శైలజారెడ్డి, విశాలాక్షి, రాధారెడ్డి, లక్ష్మిరెడ్డిలు మాట్లాడుతూ... పేద కళాకారుల కోసం ఆసుపత్రి నిర్మించడాన్ని తాము వ్యతిరేకించడంలేదని, కాని తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రెండు సంవత్సరాల క్రితమే తాము ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని చిత్రపురి కమిటీకి నివేదిక ఇచ్చామని, కరోనా వల్ల కొద్దిగా ఆలస్యం, కమిటీ తమకు ఎంత స్థలం కేటాయించాలి అనే విషయం చర్చించడం, తాము అనుమతులు ఇతరత్రా పనుల్లో ఉండగానే తాను తన తండ్రి పేరుతో ఆసుపత్రి నిర్మిస్తాను అని ఓ సినీ ప్రముఖుడు ప్రకటించుకోవడం సరికాదన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి హోంమంత్రి, రాయల్‌టైగర్

# నాయిని నర్సింహుని యాదిలో...



టీఆర్ఎస్ సీనియర్ మోస్ట్ నేతగా.. కార్మిక నాయకుడిగా.. హైదరాబాద్ లీడర్‌గా.. సీనియర్ పొలిటీషియన్‌గా నాయిని నర్సింహారెడ్డి అందరికీ సుపరిచితమే. తెలంగాణ రాష్ట్ర తొలి హోంశాఖ మంత్రిగా పనిచేసి.. నాయిని చరిత్రకెక్కారు. 2014 నుంచి 2018 వరకు నాయిని నర్సింహారెడ్డి.. తెలంగాణ హోం మినిస్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

జైళ్లు, ఫైర్ సర్వీసెస్, సైనిక్ వెల్ఫేర్, లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ శాఖల బాధ్యతలు కూడా ఆయన చూసుకున్నారు.



1944 మే 12న నాయిని దేవయ్య రెడ్డి, సుభద్రమ్మ దంపతులకు నర్సింహారెడ్డి జన్మించారు. నర్సింహారెడ్డి ఒక రైతు బిడ్డ. హైదరాబాద్ లీడర్‌గా ఆయన అందరికీ తెలిసినప్పటికీ.. ఆయన సొంత గ్రామం నల్గొండ జిల్లా దేవరకొండ మండలం నేరేడుగొమ్ము.

1970లలోనే.. నాయిని కుటుంబం హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడింది. నాయిని నర్సింహారెడ్డి.. ఆరోజుల్లోనే హయ్యర్ సెకండరీ వరకు విద్యనభ్యసించారు. మొదటి నుంచే చురుకైన విద్యార్థిగా ఉంటూ వచ్చిన నాయిని ఆ ప్రాంతంలో జరిగే ప్రగతిశీల ఉద్యమాల్లో పాల్గొంటుండేవారు.

ఈ క్రమంలోనే 1958 జనవరి 26 వ తేదీన సోషలిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

ప్రధానంగా ఆయన.. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో.. క్రియాశీలకంగా వ్యవహరించారు.

సోషలిస్టు పార్టీ జాయింట్ సెక్రటరీగా, ఆ తర్వాత రాష్ట్ర కార్యదర్శిగా పదోన్నతి పొందుతూ వచ్చారు నాయిని. ఈ క్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్‌గా మారి కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. మొదట హమాలీ, తోపుడు బండ్ల కార్మికుల సమస్యలపై ఉద్యమించారు. నగరంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. కార్మిక నాయకుడిగా ముద్ర వేసుకున్నారు.

అనంతరం నాయిని నర్సింహారెడ్డి ప్రతిష్టాత్మకమైన వీఎస్‌టీ, ఐడీఎల్, హెచ్‌ఎంటీ, గంగప్ప కేబుల్స్, మోడ్రన్ బేకరి వంటి కంపెనీల్లో కార్మికనేతగా గెలుపొందారు. సికింద్రాబాద్ హాకర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్లకు అధ్యక్షుడిగా కూడా కొనసాగారు. ఈ క్రమంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించింది. ఎమర్జెన్సీలో నాయిని నర్సింహారెడ్డిని అరెస్టు చేసి ముషీరాబాద్ జైల్లో 18 నెలల పాటు నిర్బంధించారు. ఎమర్జెన్సీ మొత్తంకాలం నాయిని జైల్లోనే గడిపారు.

వీఎస్టీ ఇండస్ట్రీస్‌లో నాయిని నర్సింహారెడ్డి కార్మికసంఘం నాయకుడిగా పని చేశారు.

ఇప్పటికీ.. ఆయన వీఎస్టీ లేబర్ యూనియన్‌కు సలహాదారుగా ఉన్నారు. 1970లలో.. నర్సింహారెడ్డి కుటుంబం హైదరాబాద్‌కు వలసొచ్చి స్థిరపడింది. అప్పటి నుంచి ఆయన క్రియాశీల రాజకీయాల్లోకి దిగారు.

అంతకుముందే..1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో నాయిని క్రియాశీలపాత్ర పోషించారు. ఆ తర్వాత.. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారిగా 1978లో టి.అంజయ్యపై గెలిచారు. 1985, 2004లో ఎమ్మెల్యేగా ఉన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు.

2005 నుంచి 2008 వరకు.. సాంకేతిక విద్య మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. సోషలిస్టు జీవితం.. సాదాసీదా మనస్తత్వం.. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే భోళాతనం.. నాయిని నర్సింహారెడ్డి సొంతం.

సోషలిస్టుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి అందరికీ అందుబాటులో ఉండే కార్మికనేతగా పేరుతెచ్చుకున్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం చేసిన నాయిని ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో జెయింట్ కిల్లర్‌గా అప్పట్లో సంచలనం సృష్టించారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో 1978లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఒకవైపు ఇందిరా కాంగ్రెస్ నుంచి అప్పటి కార్మిక మంత్రి టి.అంజయ్య, మరోవైపు రెడ్డి కాంగ్రెస్ నుంచి గతంలో కార్మిక మంత్రిగా పనిచేసిన జి.సంజీవరెడ్డిలతో ఆయన ఢీ కొన్నారు. ఆ ఇద్దరినీ ఓడించారు. 2,167 ఓట్ల మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించి జెయింట్ కిల్లర్‌గా ఖ్యాతిపొందారు.

1978లో నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో రమిజాబీ అనే ముస్లిం మహిళపై జరిగిన అత్యాచారం, దాడి ఘటన అప్పట్లో రాష్ట్రాన్ని మొత్తం కుదిపివేసింది. బాధితుల పక్షాన నిలబడి నాయిని సుదీర్ఘ పోరాటం చేశారు. అప్పట్లో నల్లకుంట పోలీస్‌స్టేషన్‌ను వేలాది మందితో ముట్టడించారు. అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి నల్లకుంట, ముషీరాబాద్ ప్రాంతాలలో కర్ఫ్యూ కూడా విధించారు. ఈ ఘటనతోనే నాయిని వెలుగులోకి వచ్చారు.

కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ప్రారంభించిన తర్వాత.. నాయిని నర్సింహారెడ్డి టీఆర్ఎస్‌లో చేరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం.. కేసీఆర్‌తో కలిసి అడుగు వేసిన కీలక నేతల్లో నాయిని కూడా ఒకరు. తెలంగాణ ఉద్యమంలోనూ నాయిని తనదైన ముద్రవేశారు.

2004 ఎన్నికల్లో.. టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. టీఆర్ఎస్ తొలి ప్రభుత్వం ఏర్పాటు చేశాక.. కేసీఆర్ కేబినెట్‌లో నాయిని నర్సింహారెడ్డికి చోటు దక్కింది. తెలంగాణ రాష్ట్ర తొలి హోంమంత్రిగా ఆయన పనిచేశారు.

టీఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ మాజీ హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి మృతి చెందారు. జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2020, అక్టోబర్ 21వ తేదీ బుధవారం అర్ధరాత్రి 12గంటల 25 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు.



# సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలుతో...

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు, వనపర్తి శాసనసభ నియోజకవర్గ శాసన సభ్యుడు.

**జననం, విధ్యాభ్యాసం :** సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 1958 అక్టోబర్ 04 వ తేదీన తారకమ్మ, రాంరెడ్డి దంపతులకు జన్మించాడు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ ఎల్ బీ పూర్తి చేశాడు. అనంతరం లాయర్ గా ప్రాక్టీస్ చేశాడు.

**రాజకీయ ప్రస్థానం :** సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలుగుదేశంపార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాదీబోర్డు చైర్మన్‌గా పని చేశాడు. ఆయన 2001లో రాష్ట్ర సాధన కోసం స్థాపించిన టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.

మహబూబ్‌నగర్ లో దశాబ్దకాలం పాటు ఒంటిచేత్తో టీఆర్ఎస్‌ను నడిపించాడు. ఉమ్మడి పాలమూరు జిల్లా బతుకుచిత్రాన్ని తెలంగాణ ఉ ద్యమంలో బట్టబయలు చేసిన నాయకుడిగా నిరంజన్ రెడ్డి గుర్తింపు పొందాడు.

2014 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడ్డాక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి 4291 స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

2014లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి గా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయనకు బాధ్యతలు అప్పగించాడు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు సమస్యలపై స్పష్టమయిన అవగాహన ఉన్న నిరంజన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 25 టీఎంసీలు ఉన్న నీటి కేటాయింపును 40 టీఎంసీలకు పెంపుదల చేయించి జీఓ విడుదలయ్యేలా కృషిచేశారు. 11 నెలలలో ఖిల్లాఘణపురం కాలువను, 40 రోజుల ్ పెద్దమందడి కాలువను తవ్వించి సాగునీరు తీసుకువచ్చారు.



వనపర్తి నియోజక వర్గంలో 70 వేల ఎకరాలకు సాగునీరు అందించిన తరువాతనే ఎన్నికలలో నామినేషన్ వేస్తానని ప్రకటించి ఇచ్చిన మాట నిలబెట్టకుని ఎన్నికలలో పోటీకి నిలబడ్డారు. గత నాలుగేళ్లుగా కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా ఖిల్లాఘణపురం, పెద్ద మందడి, వనపర్తి, గోపాల్ పేట, రేవల్లి మండలాలు, భీమా ద్వారా వనపర్తిలో కొంతభాగం, శ్రీరంగాపురం మండలాలు సస్యశ్యామలం అవుతున్నాయంటే దానికి కారణం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మంత్రి నిరంజన్ రెడ్డి కీలక వ్యాఖ్య కేంద్ర ప్రభుత్వం తీసుకున్న

అగ్నిపథ్ పథకంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. ఈ నిరసనలపై రాష్ట్ర మంత్రి నిరంజన్ రెడ్డి స్పందించారు. అగ్నిపథ్ అనేది ఓ అనాలోచిత నిర్ణయమన్న మంత్రి దేశ భద్రత విషయంలో....

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అగ్నిపథ్ పథకంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. ఈ నిరసనలపై రాష్ట్ర మంత్రి నిరంజన్ రెడ్డి స్పందించారు. అగ్నిపథ్ అనేది ఓ అనాలోచిత నిర్ణయమన్న మంత్రి దేశ భద్రత విషయంలో ఇంత అనాలోచిత నిర్ణయం అవివేకమని మండిపడ్డారు.

పదో తరగతి పాసైన వారు అగ్నిపద లో చేరి, తిరిగి వెళ్లేటప్పుడు 12 వ తరగతి పాసైన సర్టిఫికెట్ ఇస్తామనడం దారుణమని విమర్శించారు. మొన్న వ్యవసాయ చట్టాలు, నేడు అగ్నిపథ్ వంటి నిర్ణయాలతో యువతను ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లధనం తెస్తాం.. రూ.15 లక్షలు పేదల ఖాతాలలో వేస్తాం అని అమాయకుల ఓట్లు కొల్లగొట్టి, అధికారం చేపట్టాక జీఎస్టీ పేరుతో రాష్ట్రాల ఆదాయాన్ని దోచుకున్నాని ఆక్షేపించారు.

ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుకు అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ పాలనలో దేశంలో నిరుద్యోగ శాతం 5.6 శాతం నుండి 7.83 శాతానికి పెరిగిందని మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు.

ఆకలి సూచిలో 110 దేశాలలో భారత్ 101 స్థానంలో ఉండటాన్ని బట్టి చూస్తుంటే కేంద్ర పాలన ఎలా ఉందో అర్థమవుతోంది. మోదీది అంతా మోసాల పాలన. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆందోళనలు సాగుతున్నాయి.

యువత ఆగ్రహాన్ని గమనించి కేంద్రం తన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. దేశభద్రత అనేది షార్ట్ టర్మ్ కోర్సు కాదు, దేశ భవిష్యత్ కు, రక్షణకు దోహదకారి. వేతనాలు, ఫించన్ల భారాన్ని తగ్గించుకోవడానికి కేంద్రం తలాతోకాలేని నిర్ణయం తీసుకంటోంది.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో నిరసన తెలుపుతున్న యువతపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జరిపిన కాల్పులలో ఒకరు మరణించడం , కొందరు గాయపడడం బాధాకరం.

బాధిత కుటుంబానికి, గాయపడిన కుటుంబాలకు కేంద్రం పరిహారం చెల్లించాలి. దేశవ్యాప్తంగా జరిగిన ఘటనలకు కేంద్రం బాధ్యత వహించాలి.






( 11వ, పేజీలోని భాగం తరువాత )

తీర్చిదిద్దాడు. నాటి నైవాసిక విద్యార్థులలో దేశభక్తి బీజాలను నాటారు. 1924 ప్రాంతంలో ఈ హాస్టల్ వదాన్యుల సహకారంతో స్థాపించబడింది.

ఆ విధంగా హైదరాబాద్‌లో రెడ్డి సాంఘిక సేవా జీవితం పునాదులు వేసింది. మద్రాస్ కళాశాలలో చదువుతున్నప్పుడే నాటి జాతీయ ఉద్యమ ప్రభావం అతనుపై పడింది.

నిజాం రాష్ట్రాంధ్ర దుస్థితి రూపురేఖలను మార్చాలన్న తపన ఆనాటి నుండే సురవరం మనస్సులో నాటుకొని పోయింది. హాస్టల్ కార్యదర్శిగా వచ్చాక, వేయి గ్రంథాలున్న హాస్టల్ లైబ్రరరీని 11వేల గ్రంథాల వరకు పెంచి, విద్యార్థులలో భాషాభివృద్ధికి కృషి చేశాడు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఏ, తిరువాన్‌కూరులో బి.ఎల్ చదివాడు.

కొంతకాలం పాటు న్యాయవాద వృత్తి నిర్వహించాడు. అనేక భాషలు అభ్యసించిండు. మంచి పండితుడు. 1926లో అతను నెలకొల్పిన గోలకొండ పత్రిక తెలంగాణ సాంస్కృతిక గమనంలో మైలురాయి. గోలకొండ పత్రిక సంపాదకీయాలు నిజాం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించినయి.

నిజాం ఆగ్రహించి సంపాదకీయాలు సమాచార శాఖ అనుమతితోనే ప్రచురించాలని నిబంధన పెట్టిండు. దాన్ని తిప్పికొడుతూ ప్రతాప రెడ్డి ప్రపంచ మేధావుల సూక్తులను సేకరించి సంపాదకీయానికి బదులుగా ప్రచురించిండు. అది మరింత సమస్యగా ఆనాటి ప్రభుత్వం భావించింది.

తెలంగాణలో కవులే లేరని ఒక ఆంధ్ర పండితుడు ఎగతాళి చేస్తే దానికి దీటుగా 350 మంది కవుల రచనలతో గోలకొండ కవుల సంచిక అనే సంకలనాన్ని 1934లో ప్రచురించి తిరుగులేని సమాధానం చెప్పాడు. ఆ సంచిక ఇప్పటికీ అపురూపమైనది.

తెలంగాణాలో గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించాడు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించాడు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాలయ మహాసభకు, 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు అతన్ను అధ్యక్షుడు.

1951లో ప్రజావాణి అనే పత్రికను ప్రారంభించాడు. 1952లో హైదరాబాదు రాష్ట్రానికి జరిగిన మొదటి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు.

న్యాయవాదిగా అతను జీవితం ప్రారంభించి, రచయితగా, కార్యకర్తగా, సంపాదకుడుగా జీవితం సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో ముద్రవేసుకున్నాడు. 1953 ఆగష్టు 25న అతను దివంగతుడైనాడు.

సురవరం రచించిన గ్రంథాలలో "గోల్కొండ కవుల సంచిక" ప్రఖ్యాతి చెందినది. నిజాం రాష్ట్రంలో కవులు పూజ్యులు అనే నిందావాక్యాన్ని సవాలుగా తీసుకొని 354 కవులకు చెందిన రచనలు, జీవితాలతో కూడిన గ్రంథాన్ని ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు ప్రతాపరెడ్డి.

ఇందులో అత్యధికంగా పాలమూరు జిల్లాకు చెందిన 87 కవుల వివరాలున్నాయి.ప్రతాపరెడ్డి భావుకుడైన రచయిత. కవితలు, కథలు, వ్యాసాలు రచించిండు. అతను రాసిన ఆంధ్రుల సాంఘిక

చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడమే కాకుండా ఆంధ్ర పండిత విమర్శకుల ప్రశంస పొందింది. సురవరం ప్రతాపరెడ్డి కథలు నిజాం కాలం నాటి ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించినయి. హైందవ ధర్మవీరులు, హిందువుల పండుగలు, రామాయణ కాలం నాటి విశేషాలు మొదలైన ఇతర గ్రంథాలను రచించిండు.

భక్త తుకారాం, ఉచ్ఛల విషాదము అనే నాటకాలు రాసాడు. ఇతను రాసిన కథలు మొగలాయీ కథలు పేరుతో రెండు భాగాలుగా వెలువడ్డాయి. వీటిని అణా గ్రంథమాల 1940లో అచ్చువేసింది. రాజకీయ సాంఘిక ఉద్యమంగా సంచలనం కలిగించిన ఆంధ్రమహాసభ మొట్టమొదటి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి.

సురవరానికి రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోయిననూ సన్నిహితుల ప్రోద్బలంతో 1952లో జరిగిన తొలి ఎన్నికలలో వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీచేసి ప్రముఖ న్యాయవాది వి.రామచంద్రారెడ్డి పై విజయం సాధించి హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు.

కాని ప్రారంభం నుంచి రాజకీయాలకు దూరంగా ఉండటం, గ్రూపు రాజకీయాలు చేయకపోవడంతో జిల్లా వ్యక్తి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్ననూ ఇతనికి మంత్రిపదవి కూడా లభించలేదు.

ఈ విషయంపై సురవరం స్వయంగా అతను ఆప్తుడైన రంగాచార్యులకు లేఖ వ్రాస్తూ "ఈ రాజకీయపు చీకటి బజారులో నేను, నా వంటివారు ఏమియును పనికి రారు" అని స్పష్టంగా పేర్కొన్నాడు. 1926లో తెలంగాణలో తెలుగు భాషా వికాసానికి దోహదపడే విధంగా 'గోల్కొండ పత్రిక'ను తీసుకొచ్చారు. అప్పుడు రాజభాషగా,పాలనా భాషగా,వ్యవహారభాషగా ఉర్దూ ఉన్నది. అప్పటి రాజభాష ఉర్దూ భాషలోనే మీజాన్, జామీన్, రయ్యత్ పత్రికలు వచ్చేవి. అప్పటికి రెండు తెలుగు వార పత్రికలు మాత్రమే 'నీలగిరి'నల్లగొండ జిల్లా నుండి,'తెలుగు' వరంగల్ జిల్లా నుంచి వెలువడుతుండేవి.

1930లో మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన మొట్టమొదటి 'ఆంధ్ర మహాసభ'కు అధ్యక్షత వహించారు. ఆంధ్ర మహాసభ కార్యాకలాపాలన్ని తెలుగులోనే జరగాలంటూ తీర్మానం చేయించారు.

తెలంగాణలో కవులే లేరన్న ముడంబ వెంకట రాఘవాచార్యుల ప్రశ్నకు సమాధానంగా 'గోల్కొండ పత్రిక' ద్వారా 354 మంది తెలంగాణ కవుల శ్లోకాలను, పద్యాలను సేకరించి 'గోల్కొండ కవుల సంచిక' పేరుతో వెలువరించారు.

రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 – సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ పోరాటంలో ముఖ్యుడు. ఆయన సంఘ సంస్కర్త, ఉదార ప్రజాస్వామ్యవాది. ఆంధ్రమహాసభ ప్రారంభించిన సాంస్కృతికోద్యమాన్ని క్రమానుగుణంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకుడు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొనవచ్చు.

రావి నారాయణరెడ్డి తొలిదశలో ఆంధ్రమహాసభ, ఆంధ్రజనసంఘం ఏర్పరిచిన సాంస్కృతిక చైతన్యం వల్ల ప్రభావితమైనాడు నిజాం పరిపాలనలో తెలంగాణాలో రాజకీయ చైతన్యం లేని స్థితిలోనే ఆయన పోరాటాన్ని ప్రారంభించాడు రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం యెల్లారెడ్డితో కలిసి 1930

సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి మరీ పాల్గొన్నాడు.

1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించాడు రెండు వసతి గృహాలను నిర్వహించాడు.

1930లో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మా గాంధీని అరెస్టు చేయగా, దానికి నిరసనగా హైదరాబాద్‌లోని హస్మద్ గంజ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించాడు. బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడాడు.

హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ అధికారిగా వ్యవహరించే బ్రిటిష్ రెసిడెంట్, తన గూఢచారుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని, కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామారెడ్డిని ఇంటికి పిలిపించి రావి నారాయణరెడ్డిని హెచ్చరించవలసిందిగా సూచించాడు.

పాతికేళ్ళ ప్రాయంలోపుగానే దేశభక్తి, రాజకీయ పోరాటం పట్ల దృఢచిత్తాన్ని ఏర్పరుచుకున్నాడు. 1931లో దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి పాదయాత్రగా ఆంధ్రోద్యమాన్ని ప్రచారం చేస్తూ హైదరాబాద్ నుంచి దేవరకొండ చేరుకున్నాడు. మహాసభల్లో చురుకైన పాత్ర వహించాడు.

నిజామాంధ్ర మహాసభలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. ప్రజాజీవితంలో ఉన్న నాయకులు ఒక కీలకమైన చారిత్రక సన్నివేశంలో సిద్ధాంతపరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామికవాది 'రావి'. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌పై పోటీచేసి నెహ్రూకన్నా అధిక ఓట్లతో గెలిచి, పార్లమెంటరీ రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించిన ఖ్యాతి ఆయనకే దక్కింది.

ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజాపోరాటానికి చూపునిచ్చిన జననేతగా ప్రసిద్ధుడు. ఆంధ్ర మహాసభకు అధ్యక్షుడుగా పనిచేశాడు.

తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశాడు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం ఎంతో శ్రమించాడు. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం.

1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మతదురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేసాడు.

జాతీయోద్యమం బలంగా వేళ్లూనుకున్న ప్రాంతాల్లో మాత్రమే కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉంటుందని, అందుకు కారణం ఉద్యమంలో పాల్గొన్న అనుభవం వలన వాళ్లు కేవలం విడివిడి వృక్షాలను కాక, మొత్తం అరణ్యాన్ని చూడగలరన్నది ఆయన విశ్వాసం.

ఆంధ్రమహాసభ కార్యకలాపాల్లో క్రియాశీలంగా పాలుపంచుకొన్న అనుభవంతో రాటుదేలడం వల్లే తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులు గణనీయమైన విజయాలను కైవసం చేసుకోవడం సాధ్యమైందని

**( తరువాత భాగం 32 వ, పేజీలో )**

# మహానేత వైఎస్ కోల్పోవడం దేశానికి తీరని లోటు

వైఎస్ ఆలోచనలు అత్యంత ప్రజాస్వామికంగా ఉండేవి సామాజిక స్పృహ, అభివృద్ధి కాంక్షతో ఎదిగిన మహానాయకుడు వైఎస్ఆర్ అర్ధాంతరంగా మరణించండం సమాజానికి అతి పెద్ద నష్టం వైఎస్ఆర్ వర్ధంతి కార్యాక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డిని కోల్పోవడం ఈ దేశానికి తీరని లోటు అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



వైఎస్ఆర్ ఆలోచనలు అత్యంత ప్రజాస్వామికంగా ఉండేవన్నారు. శుక్రవారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్దంతి కార్యాక్రమాన్ని డిసిసి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ఆయన మాట్లాడారు.

వైఎస్ఆర్ ఆలోచనలు, నడవడిక, భాషా రాజాకీయాల్లో ఉండాలని అనుకునేవారికి, పార్టీలకు నాయకత్వం వహించాలని అనుకునేవారికి తపనిసరిగా మార్గదర్శకంగా ఉంటాయన్నారు.

రాజాకీయాలు అంటే కేవలం దూషణలు, ఆసభ్యపదజాలంతోమాట్లాడటం కాదన్నారు. సైద్దాంతికంగా నిబద్ధతతో నమ్మిన విషయాలను స్పష్టంగా ప్రజలకు వివరించడమే కాకుండా వారిని మెప్పించి, ఒప్పించి ప్రజల హృదయాలను గెలుచుకొని సుస్థిరస్థానం సంపాదించుకోవడం డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి నేర్చుకోవచ్చున్నారు. సామాజిక స్పృహతో.అభివృద్ధి కాంక్షతో.ఎదిగిన మహానాయకుడు అర్ధాంతరంగా మరణించండం ఈసమాజానికి జరిగినటువంటి అతి పెద్ద నష్టమన్నారు.

అత్యంత రాజకీయ పరిపక్వతతో కాంగ్రెస్ పార్టీ మూలసిద్దాంతాలతో ఎదిగిన డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి కేవలం రాష్ట్రానికే కాకుండా, దేశానికి కూడా ఒక దశ, దిశ, నిర్దేశం చేసే నాయకుడిగా ఉండేవారని కొనియాడారు. డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తెలుగు రాష్ట్రాలతో పాటు ఈ దేశానికి మార్గదర్శనం చూయించే నాయకుడిని కోల్పోయినట్టుగా అయ్యిందని ఆవేధన చెందారు.

వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం సాంకేతిక పరమైనటువంటి విషయాల్లో చాల ముందు చూపు కలిగి సుదీర్ఘ అవగాహన కలిగిన నాయకుడిని కోల్పోవడం వల్ల ప్రజలకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ❉

# వజ్రోత్సవ స్వాతంత్ర్య భారతం

**వజ్రోత్సవ వేడుకల సందర్భంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా, ఉత్తేజంగా జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకూ, యావత్ భారతజాతికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి భారతీయుని హృదయం ఉప్పొంగిపోయే విశిష్ట సందర్భమిది.**

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించి, భారతదేశ స్వేచ్ఛకూ, సార్వభౌమాధికారానికీ ప్రతీకగా త్రివర్ణపతాకం ఆవిష్కృతమై నేటితో 75 సంవత్సరాలు పూర్తవుతున్నాయి.

ఈ చారిత్రిక సందర్భాన్ని పురస్కరించుకొని, స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. అంతేకాకుండా 1 కోటి 20 లక్షల జెండాలను ప్రభుత్వమే మన తెలంగాణ కార్మికుల చేతులతోనే తయారు చేయించి ఇంటింటికీ ఉచితంగా అందజేసింది.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుకు ప్రతిస్పందించిన తెలంగాణ ప్రజానీకం (ప్రతి ఇంటిపై జాతీయ పతాకాలను ఎగరేయటంతో నేడు యావత్‌తెలంగాణరాష్ట్రం త్రివర్ణ శోభితమై మెరిసి మురిసి పోతున్నది. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా దేశం స్వేచ్ఛా వాయువులను పీల్చుకోవడం కోసం తమ ప్రాణాలను ధారపోసిన మహనీయుల త్యాగాలను ఘనంగా స్మరించుకోవటం మనందరి బాధ్యత.

భారత స్వాతంత్ర పోరాట చరిత్రనీ, ఆదర్శాలనీ, విలువలనీ నేటితరానికి సవివరంగా తెలియజేయాలనే సత్సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పదిహేను రోజుల పాటు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను సమున్నతంగా నిర్వహిస్తున్నది. ఆగస్టు 8వ తేదీన ఉత్సవాల ఉద్ఘాటనను ఉత్తేజపూరితంగా జరుపుకున్నాం. ఈనెల 22వ తేదీవరకు దేశభక్తిని చాటే అనేక కార్యక్రమాలను రాష్ట్రమంతటా జరుపు కుంటున్నాం.

1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝాన్సీలక్ష్మీబాయి మొదలుకొని వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలర్పించి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు.

స్వాతంత్ర్యం నా జన్మవాక్కుని చాటిన లోకమాన్య బాలగంగాధర తిలక్, శాంతి, అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మాగాంధీ, ఆజాద్ హింద్ ఫౌజ్ ను

నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్, చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరోదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం.

స్వాతంత్ర్య పోరాటంలోనూ, నవభారత నిర్మాణంలోనూ మహోన్నతమైన పాత్ర పోషించిన తొలిప్రధాని జవహర్ లాల్ నెహూ, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్, మహోన్నత తాత్వికుడు, సంస్కర్త, భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సేవలు చిరస్మరణీయాలు.

భారత స్వాతంత్ర్య సముపార్జన కోసం దేశమంతటా జరిగిన పోరాటంలో మన తెలంగాణ వీరులు ఉజ్వలమైన పాత్రను నిర్వహించారు. తుర్రేబాజ్ ఖాన్, రాంజీ గోండు, మౌల్వీ అలావుద్దీన్,భారత కోకిల సరోజినీ నాయుడు, సంగెం లక్ష్మీబాయి, రామానంద తీర్థ, పీవీ నర్సింహారావు మొదలైన వారు సాహసోపేతంగా చేసిన పోరాటం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

స్వాతంత్రోద్యమ సమయంలో తెలంగాణ ప్రజల పిలుపు మేరకు హైదరాబాద్ ను సందర్శించిన గాంధీజీ తెలంగాణ ప్రజల సామరస్య జీవనశైలిని గంగా జమునా తెహజీబ్ గా అభివర్ణించారు. అది మనకు గర్వకారణం.

జాతీయోద్యమ స్ఫూర్తితో, అహింసా మార్గంలో, శాంతియుత పంథాలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. స్వాతంత్ర్య పోరాట వీరుల ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగించుకుంటున్నాం.

స్వతంత్ర భారతంలో 60 సంవత్సరాలు తన అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించిన తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించి, నేడు దేశానికే దిక్సూచిగా మారి దేదీవ్యమానంగా వెలుగొందుతున్నది.


ప్రతీ రంగంలోనూ యావత్ దేశం నివ్వెరపోయే ఫలితాలను సాధిస్తూ, ప్రగతి పథంలో పరుగులు పెడుతున్నది తెలంగాణ. ప్రజల ఆశీర్వాద బలం, ప్రజా ప్రతినిధుల నిరంతర కృషి ప్రభుత్వసిబ్బంది అంకితభావం వల్లనే తెలంగాణ అపూర్వ విజయాలను సొంతం చేసుకున్నది.

ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభంతో సతమతమైన తెలంగాణ నేడు స్వర్యాష్ట్రంగా 11.6 శాతం రికార్డు స్థాయి వ్యవసాయ వృద్ధిరేటుతో దేశానికి అన్నం పెడుతున్న అన్నపూర్ణగా అవతరించింది. ఇంటింటా నల్లాలతో స్వచ్ఛమైన

తాగునీటిని 100 శాతం గ్రామాలకు సరఫరా చేస్తున్న ఏకైక ర్యాష్ట్రం తెలంగాణ. గొర్రెల పెంపకంలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిన రాష్ట్రం తెలంగాణ. గ్రామీణ జీవన ప్రమాణాల్లో దేశంలోనే ప్రప్రథమ స్థానంలో నిలిచిన ర్యాష్టం మన తెలంగాణ.

12.01 శాతం ఉత్పత్తిరంగ వృద్ధిరేటుతో పారిశ్రామిక ప్రగతిలో అగ్రగామిగా నిలిచిన రాష్ట్రం మన తెలంగాణ.

ఐటిరంగ ఎగుమతుల్లో దేశంలోకెల్లా అత్యధికంగా 26.14 శాతం వృద్ధిరేటుతో అప్రతిహతంగా దూసుకుపోతున్న రాష్ట్రం మన తెలంగాణ. "తెలంగాణకు హరితహారం" పథకం సాధించి ఎన్నడూ చూడని ఆకువచ్చుదనంతో అలరారుతున్నది.



## ప్రజానాయకుడు, వైసీపీ
# చిర్ల జగ్గిరెడ్డి

చిర్ల జగ్గిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ఆయన 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచాడు.

జననం, విద్యాభ్యాసం

చిర్ల జగ్గిరెడ్డి 26 నవంబర్ 1970లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట, గోపాలపురం గ్రామంలో జన్మించాడు. ఆయన బెంగుళూరులోని న్యూ పోర్ట్ యూనివర్సిటీ ఎంబీఏ పూర్తి చేశాడు.

రాజకీయ జీవితం

చిర్ల జగ్గిరెడ్డి తండ్రి చిర్ల సోమసుందర్ రెడ్డి అడుగుజాడల్లో రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయన తండ్రి 1983లో టీడీపీ, 1989లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచాడు. చిర్ల జగ్గిరెడ్డి 2001లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చాడు.

ఆయన 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున కొత్తపేట నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన 2009లో ఎన్నికల్లో ఓడిపోయాడు.



చిర్ల జగ్గిరెడ్డి వై.యస్. రాజశేఖరరెడ్డి మరణాంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 2011లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాడు.

ఆయన 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి బండారు సత్యానంద రావుపై 4,038 ఓట్లతో గెలిచి మూడోసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు.

పోలీసులు చేసిన తప్పును తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.

రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో జరిగిన సంఘటనలో యువకులపై పెట్టిన తప్పుడు కేసులను తొలగించి, పోలీసు వారిపై చర్యలు తీసుకోవాలని,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్లీనరీ ఏర్పాట్లలో భాగంగా నాకు అప్పగించిన బాధ్యతల నిర్వహణలో తలమునకలై ఉన్న సమయంలో పోలీసు ఉన్నతాధికారుల అత్యుత్సాహం వలన జరిగిన తీవ్ర తప్పిదాన్ని ప్రతిపక్షాల వారు రాజకీయం చేయడం హేయమైన చర్య.

బాధిత కుటుంబాలు నా నియోజకవర్గం నా ఊరు నా వాళ్ళు వాళ్ళకు న్యాయం జరిగే వరకూ ఎంత దూరం అయినా వెళ్తా.

నిజం ఏంటో దేవుడికి తెలుసు ఎవరెన్ని కుట్రలు చేసినా ఎంత మంది పెయిడ్ ఆర్టిస్టులను వాడినా నిజం నిలకడ మీద తెలుస్తుంది.

నా తల్లితండ్రులు నమ్మిన వారిని కాపాడుకునే గుణాన్నే అలవాటు చేశారు. నా కన్ను నేనే పొడుచుకునే బుద్ధులు నాకు లేవు.


అధికారంలో లేనప్పుడు నాపై 9 తప్పుడు కేసులు పెట్టిన బండారు సత్యానందరావు గారి మీదే ఇప్పటి వరకూ ఒక్క తప్పుడు కేసు కూడా పెట్టించలేదు. అలాంటిది నా గెలుపు కోసమే పనిచేసే నా వాళ్ళ మీద నేను కేసులు పెట్టించే నీచమైన చర్యలు నేనెందుకు చేస్తా.

అర్ధరాత్రి సమయంలో ఉద్రిక్తతలు ఉంటాయి ఉదయం అన్ని సర్దుమనుగుతాయి. కేసుల వరకూ వెళ్ళకుండా ఇరువర్గాలను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలని చెప్పి ఉదయాన్నే గుంటూరు బయల్దేరి వెళ్తే 10 గంటల కల్లా అమాయకుల మీద కేసులు కట్టేసి కోర్ట్ నందు ఎలా హాజరు పరుస్తారు. పద్ధతి ప్రకారం చెయ్యకుండా ఇష్టం వచ్చినట్టు ఎలా చేస్తారు. పోలీసులు దీనికి సమాధానం చెప్పి తీరాల్సిందే.

అమలాపురం అల్లర్లు చేసిన వారిపై మీ ఇష్టం వచ్చిన కేసులు పెట్టుకోండి. అక్కడ ఒక మంత్రి, ఒక శాసనసభ్యుల గృహాలను ప్రభుత్వ మరియు ప్రయివేటు ఆస్తులను ధ్వంసం చేసి విధ్వంసం సృష్టించిన అరాచక శక్తులపై తీసుకునే ఎలాంటి చర్యలనైనా స్వాగతిస్తాం. అంతే కాని అడగడానికి వచ్చిన వారిని వారి పెద్దలకు కానీ, మాకు కానీ ఎలాంటి సమాచారం లేకుండా 18 మంది అమాయకులను ఎలా జైల్లో పెడతారు. ఎవరి మీద కేసులు పెట్టారు ఎందుకు పెట్టారు అని మా వాళ్ళు అడిగితే అంతా ఎస్పీ గారు చూసుకుంటున్నారు మాకు ఏమి తెలీదు అని సమాధానం చెప్పి ఇలా అమయకులపై ప్రతాపం చూపిస్తారా. ❊

# గీతకు పాఠాలు నేర్పిన చిత్రకారుడు - పిసి నరసింహా రెడ్డి

పి. సి. నరసింహా రెడ్డి తెలుగు అకాడమీలో జిల్లావారీ మాండలిక పద సంకలనాల కోసం కృషి చేశారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో లింగ్విస్టిక్స్ లెక్చరర్‌గా చేరి అక్కడే డీన్‌గా ఉద్యోగవిరమణ చేశారు. యుజిసి కోసం ‘ద్విభాషా వ్యవహారం – భాషా సామాజిక పరిశీలన’ అనే అంశంపై ఒక ప్రాజెక్టు చేశారు. ఆయన చిత్రకారుడు కూడా. సుమారు 40 వేల బొమ్మలు గీశారు.





ఆ ఊళ్లో రెండు పెద్ద బండరాళ్లు పెనవేసుకున్నట్టు ఉంటాయి. పెనవేసుకున్న ‘కల్’ (కన్నడంలో రాయి) కాబట్టి కాలక్రమంలో అది ‘పెంచుకలపాడు’గా మారిందనేది కథనం. బసవమ్మ, నర్సిరెడ్డిలు అమ్మానాన్నలు. భార్య భారతీదేవి. నాన్న పోలీస్‌పటేల్. ‘

కానిగసాలెలో ప్రాథమిక విద్య. గద్వాలలో 5వ తరగతి. క్లాస్‌మేట్ డి.కె.సమరసింహారెడ్డి. హైదరాబాద్ నిజాం కాలేజీ. తెలుగు భాషా శాస్త్రంలో ఎం.ఏ. ఉస్మానియాలో చేశారు. పోరంకి దక్షిణామూర్తి, ఓలేటి సుబ్బారావుగార్లు తోటి విద్యార్థులు.

చిన్నతనం నుండి ఏ చిత్తు పేపరు కన్పించినా ఏదో ఒక బొమ్మ గీయడం అలవాటు. బంగోరె బ్రౌన్‌పైన చేసిన ప్రాజెక్టులన్నిటికీ బొమ్మల్ని వేశారు. చలసాని ప్రసాదరావుగారు ‘హిందూ కళ-వికాస దశ’ అనే వ్యాసం ఈయనతో రాయించారు.

చిత్తూరు జిల్లా నగరి ప్రాంతం తెలుగు, తమిళం భాషల ప్రభావంతో ఉంటుంది. అక్కడి దళితులు కేవలం తమిళమే మాట్లాడాలనే రూలుందట. ఒక రెడ్డి కులస్థుడి ముందు ఒక దళితుడు తెలుగులో మాట్లాడటం నేరమైందట. అతన్ని చెట్టుకు కట్టేసి కొరడా దెబ్బల శిక్ష విధించారట.

యు.జి.సి.లో ప్రాజెక్టు కోసం ఇదే తరహాలో మిగతా రాష్ట్ర సరిహద్దుల్లో తెలుగు – ఒరియా, తెలుగు – మరాఠి, తెలుగు – కన్నడం లపై పరిశోధన జరిపారు. దాదాపు 50, 60 వేల వాడుక పదాల్ని సేకరించారు. ‘కల్’ (కన్నడంలో రాయి) కాబట్టి కాలక్రమం.

# అమ్మాయిలకు ధైర్యం చెప్పి పంపండి.. అబ్బాయిలకు క్రమశిక్షణ చెప్పి పంపండి..

కలిపురుషుడి వారసులా అన్నట్లు ప్రవర్తించిన మానవ మృగాలకు సరైన శిక్షలు పడుతున్నా, ఆ రాక్షసానందానికి బలి అయిపోయి నలిగిపోతున్న గులాబీలెన్నో.. ఛిద్రమవుతున్న జీవితాలు...సమాజం దృష్టిలోకి వచ్చేవి కొన్ని, పరువు ముసుగులో కనుమరుగయ్యే సంఘటనలు ఎన్నెన్నో...

ముక్కుపచ్చలారని చైత్ర, మంచి ఉద్యోగం సాధించుకొని తనకంటూ ఓ స్థాయి ఏర్పరుచుకున్న ప్రియాంక రెడ్డి, కీచకుల చేతిలో ఛిద్రమవుతున్నారు. మానవుడు చంద్రునిమీద పాదం మోపే అంతగా అభివృద్ధి చెందుతున్న సమాజంలో కూడా ఆడపిల్లకు రక్షణ లేని రోజులలో బ్రతుకుతున్నాం.

జంతువులు కూడా సిగ్గుపడేంత నీచమైన సంఘటనలు కొన్ని వెలుగు చూస్తే, ఎన్నో కనుమరుగు అవుతున్నాయి.

దీనికి కారణం ఏమై ఉంటుంది...? మత్తు పదార్థాలు, చెడు వ్యక్తులు, చుట్టూ ఉన్న సమాజం, పురుషుడి మనస్థత్వం, స్త్రీల అమాయకత్వం...? ఇవేవి కావు. ఇవన్నీ క్షణికమైనవే...మహీషాసురుడు అంతమయ్యే రోజున విజయదశమి పర్వదినం జరుపుకున్నాం...

ప్రియాంక రెడ్డి విషయంలో పాశవికంగా ప్రవర్తించిన దుర్మార్గులు చనిపోయినప్పుడు ...గులాబీల వర్షాలు కురిపించి అభినందించాము. మళ్లీ తరువాతి రోజు నుండి మామూలే. దిశ చట్టానికి పేరు పెట్టడానికి ఉన్న ఒక్క సంఘటన లాగా మారింది అంతే..మరి ఏ ఒక్కరో చనిపోతేనో, చంపితేనో...సమాజం ప్రక్షాలన అవుతుందా...? కాదు. ముందుగా మారాల్సింది ఇద్దరు. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలి.

ఒక సమాజంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. ఆడపిల్ల తల్లిదండ్రులు కూతురికి వంద జాగ్రత్తలు చెప్పడం, సమాజంలో ఇలా ఉ ఒటుంది అని పిరికితనం నూరిపోయడం మానేసి, తనను తాను ఏ విధంగా రక్షించుకోవాలో తెలిసేలా శిక్షణ ఇప్పించాలి.

క మగపిల్లాడికి ఏ విధంగా స్వేచ్ఛ ఇచ్చామో అలా పెంచగల ధైర్యం, ఆడపిల్ల అనుకుంటే ఏదైనా సాధించగలదు అనే ఆత్మవిశ్వాసం వాళ్ళలో కలిగే విధంగా పెంచాలి. మగపిల్లలలో అమ్మాయిలంటే చులకన భావం ఏర్పడకుండా, అమ్మ అంతటి గౌరవం కలిగే విధంగా పెంచాలి.

ఈ మార్పు మనలో కలిగిన రోజున ఏ చట్టం కూడా అరికట్టలేనంతగా సమాజంలో మార్పు కలుగుతుంది." **ప్రస్తుతం అమ్మాయిలకు జాగ్రత్తలు చెప్పి బయటకు పంపడం మానేసి, ధైర్యం చెప్పి పంపండి.. అబ్బాయిలకు క్రమశిక్షణతో పెంచండి "** ఇదంతా చేస్తే తప్ప మన ఇంటి ఆడపిల్ల వరకు అన్యాయం దరిచేరకుండా..మన కడుపు కోత మరొక న్యూస్ ఐటమ్ కాకుండా ఉంటుంది అంతే...ఆలోచించండి. **పాఠకులకు విజయదశమి శుభాకాంక్షలు.**

# రెడ్డి వారసత్వాన్ని వెలుగుల రామ"చంద్రుడు"

రామచంద్రారెడ్డి నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. తండ్రి సుబ్బారెడ్డి, తల్లి కమలమ్మ. భార్య కమలమ్మ. తండ్రి మరణించగా మేనమామ దొడ్లా వెంకటస్వామి రెడ్డి గారింట పెరిగాడు. కావలిలో పాఠశాల విద్య మొదలు పెట్టాడు.

మద్రాసులోని పచియప్ప కాలేజీలో చదివి బి.ఎ. పట్టా పొందాడు. చిన్నవయసులోనే రాజకీయాలలో ప్రవేశించాడు. అప్పటికే బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమ పార్టీగా జస్టిస్ పార్టీ ఆవిర్భవించి వున్నది. ఆ పార్టీ కార్యకర్తగా బ్రిటీషు వారికి చేరువైనాడు.

**1919**లో వల్వేరు గ్రామ మునసుబుగా పని ప్రారంభించాడు. తరువాత బుచ్చిరెడ్డి పాలెం గ్రామమునసబుగా పని ప్రారంభించాడు. తరువాత బుచ్చిరెడ్డిపాలెం గ్రామ ప్రెసిడెంటుగా ఎన్నికైనాడు. తాలూకా బోర్డు మెంబరుగా పనిచేశాడు.

**1929**లో నెలూరు జిల్లా బోర్డు అధ్యక్షుడైనాడు. జిల్లా ఎడ్యుకేషన్ బోర్డు అధ్యక్షుడై చాలా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేశాడు. మద్రాసులో చదివే రోజులలో పెరియార్ రామస్వామి నాయకర్ ఉపన్యాసాలకు ఆకర్షితుడైనాడు. రామచంద్రారెడ్డి కాంగ్రెస్ కాకున్నా స్వరాజ్యవాది.

కళలు, సంస్కృతి పరిరక్షణకు తన జీవితంలో ప్రాముఖ్యతనిచ్చాడు. ఆయన మానవతావాది, దేశభక్తుడు. అన్నింటినీ మించి దయాళువు. భావ స్వేచ్ఛావాది. ప్రేమ, సత్యం, ఆయన ప్రాణవాయువులు. **1924**లో జస్టిన్ పార్టీ తరఫున మద్రాసు శాసనసభకు ఎన్నికలలో పోటీచేసి గెలుపొందాడు. జస్టిస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా ఎదిగాడు. మద్రాసు ప్రెసిడెన్సీలో ముఖ్యవ్యక్తిగా ఎదిగాడు.

**1930-87** మధ్యకాలంలో మద్రాసు రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిలుకు అధ్యక్షుడైనాడు. ఆయన నిష్పక్షపాతిగా వ్యవహరించి సభా సభ్యులందరి నుండి మన్ననలు పొందాడు.

ప్రభుత్వంలో ముఖ్యవ్యక్తిగా విషయ నిర్ణయాలలో ప్రముఖ వ్యక్తియైనాడు. విద్యా సంబంధిత విషయాలలో చొరవ చూపించాడు. విశాఖపట్టణంలో ఆంధ్ర నాటక కళాపరిషత్తు స్థాపించి **10** అధ్యక్షునిగా చేసి నాటక కళారంగానికి సేవచేశాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ మెంబరుగా వ్యవహరించాడు మరియు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మొదటి పరిపాలక సంఘ సభ్యుడుగా పనిచేశాడు.

**1937**లో ల్యాండ్ రెవిన్యూ కమిటీ మెబరుగా నియమించబడి ప్రభుత్వ ల్యాండ్ రెవిన్యూ రికార్డుల నిర్మాణంలో కృషిచేశాడు. భూయాజమాన్య రికార్డుల నిర్మాణంలో శ్రద్ధచూపి ప్రభుత్వ భూములు, వ్యక్తుల భూముల విభాగ వివరాలను నమోదు చేయించుటలో ప్రభుత్వానికి మార్గదర్శకమైనాడు.

**1943**లో మద్రాను అగ్రికల్చరల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చేస్తూ సోమశిల, కావలి-కనుపూరు కెనాల్ సాధనకు కృషిచేశాడు. **1952** నాటికి ఆచార్య రంగా రంగప్రవేశం, స్వతంత్ర పార్టీ ఆవిర్భావం జరిగింది. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రోద్యమం నడవటంలో ముందుండగా రాజకీయ కారణాల వలన

స్వతంత్ర పార్టీ ఆవిర్భవించింది.

సి. రాజగోపాలాచారి, యు.ఆర్. మసాని, ప్రొఫెసర్ యన్.జి. రంగా స్వతంత్ర పార్టీ ముఖ్యనాయకులు. ఈ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు రామచంద్రారెడ్డి. మెటూరు ప్రాజెక్టు నేత పరిశ్రవుల కమిటీలలో సభ్యుడిగా వ్యవహరించారు. గోదావరి, కృష్ణా జిల్లాల్లోని ప్రజల ఆర్థిక విచారణ సంములో సభ్యులుగా వనిచేశాడు.

1952లో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి ఇండిపెండెంటుగా ఎన్నిక కాబడ్డాడు. పార్లమెంటులో నేషనల్ డెమోక్రాటిక్ పార్టీకి డిప్యూటీ లీడరైనాడు. నెల్లూరు ప్రజల వక్షాన నాలుగుసార్లు శాసనసభకు ఎన్నుకోబడ్డారు. తానన సభా ధ్యక్షులుగా వనిచేసి పేరు ప్రఖ్యాతులు పొందారు. ప్రజలకు సేవ చేశాడు.

1969లో జపాన్‌కు వెళ్ళి అక్కడి వ్యావసాయిక విషయాలను అధ్యయనం చేశాడు. రామచంద్రారెడ్డి లలిత కళాభిమాని. ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు అధ్యక్షులుగా (విశాఖపట్టణం) కొంతకాలం వనిచేశాడు.

రామచంద్రారెడ్డి వ్యాపార రంగంలో కూడ ఉన్నాడు. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ, నేషనల్ కెమికల్ ఇండస్ట్రీని మచిలీపట్నంలో స్థాపించాడు. ఇండియా సిమెంట్స్, మద్రాను వనస్పతి స్థాపించాడు. రెడ్డి వారసత్వాన్ని వెలుగులతో నింపిన రామచంద్రారెడ్డిని రెడ్డి నమాజం మరవదు.

**(23వ, పేజీ తరువాత )**

ఆయన తరచు అంటుండేవాడు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన ఎనిమిదవ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించాడు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్రమహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలిపోయింది.

దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి నారాయణరెడ్డి 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, సమ సమాజ ఆకాంక్షలతో కలగాపులగం చేయడం వల్లే పార్టీ, 1948 ఫిబ్రవరిలో పోరాటం కొనసాగించాలనే తప్పుడు నిర్ణయం తీసుకుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం.

చరిత్ర ఆయన మార్గమే సరైనదని తీర్పు చెప్పడం విశేషం. కాళోజీ నారాయణరావు ప్రవచించిన 'వేరు తెలంగాణ'ను తాత్వికంగా వ్యతిరేకించడంతో ఆగక, తాను ఎన్నటికీ 'వీరతెలంగాణ' వాదిగానే ఉంటానని చాటిన తెలంగాణ ముద్దుబిడ్డ రావి నారాయణరెడ్డి. తన స్వంత భూమిని 200 ఎకరాలు దానం చేశాడు.

ఆకలై అన్నంలేక సొమ్మసిల్లిన వ్యవసాయ పాలేరును చూసి కలతచెంది, ఆకలికి కారణమేమిటన్న ఆవేదనతో ఆయన పోరాట ప్రస్థానం ప్రారంభమయింది. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరంభం నుంచి చివరిదాకా పోరాడిన అగ్రనాయకులలో భీమిరెడ్డి నర్సింహారెడ్డి చిరస్మరణీయులు. ప్రజలంతా ప్రేమగా

పిలుచుకునే పేరు బీఎన్. నల్లగొండ జిల్లా తుంగతుర్తి ప్రాంతంలోని కర్విరాల కొత్తగూడెం గ్రామంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో 1922 మార్చి 15న భీమిరెడ్డి నర్సింహారెడ్డి జన్మించారు.

వెట్టిచాకిరీ రద్దు చేయాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని స్వగ్రామంలోనే బీఎన్ పోరాటానికి శ్రీకారం చుట్టడం విశేషం.

రైతు కూలీల్లో పోరాట చైతన్యాన్ని ప్రోదిచేయడంతో ఆగ్రహించిన అధికారులు, బీఎన్‌ను దొమ్మీ కేసులో అక్రమంగా ఇరికించి అరెస్టు చేశారు.

రెండు రోజుల తరువాత పోలీసులు బీఎన్‌ను కోర్టులో హాజరు పరచినప్పుడు కేసు వాదించాల్సిన న్యాయవాది డ్రెస్‌కోడ్ పాటించకపోవడంతో, తన కేసును తానే వాదించుకోక తప్పని స్థితి ఎదురైనప్పటికీ, ఏ మాత్రం బెదరక బీఎన్ ప్రదర్శించిన చతురత న్యాయవాదులను ముక్కుమీద వేలేసుకునేలా చేసింది.

ఎడ్ల బండిని అవలీలగా ఎడమ చేత్తో లేపగలిగిన బలశాలిగానే కాక, కర్రసాము, వడిసెలతో రాళ్లు విసరడం వంటి విద్యల్లో బీఎన్ ప్రదర్శించే చాకచక్యాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గొప్పగా చెప్పుకునేవారు. అనంతర కాలంలో తుపాకీ శిక్షణలోనూ ఆయన గొప్పగా రాణించారు.

బువ్వ గింజల కోసం పాలకుర్తికి చెందిన చాకలి ఐలమ్మ సాగించిన పోరాటంలో విసునూరు దొరల గూండాలకు ఎదురొడ్డి నిలిచి, ఐలమ్మ చెమటోడ్చి పండించిన పంటను ఆమె ఇంటికి చేర్చడంలో బీఎన్ ప్రదర్శించిన సాహసం మరువలేనిది.

తన గురువుగా భావించే దేవులపల్లి వెంకటేశ్వరరావు ప్రభావం బీఎన్‌పై బలంగా ఉండేది. తెలంగాణ సాయుధపోరాటంలోనే కాక, స్వాతంత్ర్యా నంతరం కూడా బీఎన్ ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ముందున్నారు.

పాతిక సంవత్సరాల పార్లమెంటరీ జీవితంలో మచ్చలేని కమ్యూనిస్టు నాయకుడుగా పేరు పొందారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో 1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'తెలంగాణ ప్రజాసమితి' అభ్యర్థిని ఓడించి ప్రజాప్రతినిధిగా ఎన్నికైన సీపీఎం నాయకుడు బీఎన్ ఒక్కరే కావడం విశేషం.

సామాజిక న్యాయం లక్ష్యంగా రాజ్యాధికారం కోసం రాజీలేని పోరాటం సాగించాలని 1996లో లక్ష మందిని సమీకరించి సూర్యాపేట పట్టణంలో భారీ ప్రదర్శనను నిర్వహించిన విఖ్యాతి ఆయనది.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి సీపీఎం, ఎంసీపీఐ వరకూ పార్టీ ఏదైనా, ఆయన జీవితమంతా ప్రజల కొరకే పోరాడారు. ఏడు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాల్లో దిగ్గజంగా వెలుగొందిన బీఎన్ 2008 మే 9న తుదిశ్వాస విడిచారు. ఆకలిదప్పులు, అసమానతలులేని సమసమాజం నిర్మించాలని అహరహం తపించారు.

భీమిరెడ్డి నరసింహారెడ్డి సామాజిక, రాజకీయ కార్యకర్త, కమ్యూనిస్టు నాయకులు. ఆయన భారతీయ కమ్యూనిస్టు పార్టీ తరపున మిర్యాలగూడ లోక్‌సభ నియోజకవర్గం ఎమ్.పి.గా 1971, 1984, 1991లలో ఎన్నికయ్యారు.

ఈయన నల్లగొండ జిల్లాలోని కరివిరాల గ్రామంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో 1922 మార్చి 15న భీమిరెడ్డి నర్సింహారెడ్డి జన్మించారు. ఈయన తండ్రి పేరు రాంరెడ్డి. పదవ తరగతి వరకు చదువుకున్నారు.

1945లో సరోజినితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒకకూతురు.

పాతిక సంవత్సరాల పార్లమెంటరీ జీవితంలో మచ్చలేని కమ్యూనిస్టు నాయకుడుగా పేరు పొందారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో 1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'తెలంగాణ ప్రజాసమితి' అభ్యర్థిని ఓడించి ప్రజాప్రతినిధిగా ఎన్నికైన సీపీఎం నాయకుడు బీఎన్ ఒక్కరే కావడం విశేషం.

సామాజిక న్యాయం లక్ష్యంగా రాజ్యాధికారం కోసం రాజీలేని పోరాటం సాగించాలని 1996లో లక్ష మందిని సమీకరించి సూర్యాపేట పట్టణంలో భారీ ప్రదర్శనను నిర్వహించిన విఖ్యాతి ఆయనది.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి సీపీఎం, ఎంసీపీఐ వరకూ పార్టీ ఏదైనా, ఆయన జీవితమంతా ప్రజల కొరకే పోరాడారు. ఏడు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాల్లో దిగ్గజంగా వెలుగొందిన బీఎన్ 2008 మే 9న తుదిశ్వాస విడిచారు.

ఆకలిదప్పులు, అసమానతలులేని సమసమాజం నిర్మించాలని అహరహం తపించారు. నిజాం నిరంకుశ పదఘట్టనలు.. వెట్టిచాకిరి బతుకులు.. బాంచెన్ దొర..నీకాల్మొక్త దొర అంటూ.. తలదించుకుని..బతికే కాలం..మట్టి మనుషుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన అగ్నికణం.. బద్దం ఎల్లారెడ్డి.

తాడిత, పీడిత ప్రజలను ఏకం చేసి వ్యవసాయ పని ముట్లను ఆయుధంగా మలిచి బానిసత్వం తిరుగుబాటు బావుటా ఎల్లారెడ్డి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లికి చెందిన బద్దం ఎల్లారెడ్డి నిఖార్సయిన పోరాట యోధుడు.

1951లో జరిగిన తొలి ఎన్నికల్లోనే పీడీఎఫ్ అభ్యర్థిగా కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి బద్దం ఎల్లారెడ్డి విజయం సాధించారు.

సొంత భూమిని పేదలకు పంచిన మానవతావాది. ఒక్కసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన బద్దం ఎల్లారెడ్డి తుదిశ్వాస విడిచేవరకు అట్టడుగువర్గాల మేలుకోరిన ప్రజానేత.

యువ కెరటం.. అరుణ పతాకం..లచ్చవ్వల రెండో సంతానంగా 1906లో జన్మించిన బద్దం ఎల్లారెడ్డి యుక్త వయసులోనే కమ్యూనిజం భావజాలాన్ని ఒంట బట్టించుకున్న ఆయన మట్టిమనుషుల కోసం.. వెట్టిచాకిరి విముక్తికోసం ఎర్రజెండా నీడలో సాయుధపోరాటానికి బాటలు వేశాడు.

నాటి హైదరాబాద్ సంస్థానం రాజులు, ఆయన తాబేదార్ల నియంత పాలనకు వ్యతిరేకంగా ఉరకలెత్తే యువకెరటం ఎల్లారెడ్డి. ఆయనతో కలిసిన జనవాహినిని అక్కున చేర్చుకొని నిజాం గుండెల్లో కత్తులు దించిన విప్లవోద్యమ కడలి తరంగం.

నిజాం పిశాచానికి ముచ్చెమటలు పట్టించిన వీరుడు బద్దం ఎల్లారెడ్డి. అజ్ఞాతవాసంతో చరిత్రాత్మక పోరాటాన్ని సాగించారు.

సాయుధ పోరాటానికి సై.. అంటూ..తెలంగాణ విముక్తి ఉద్యమం చురుగ్గా సాగుతున్న దశలో 1935 డిసెంబర్‌లో సిరిసిల్లలో నాల్గో ఆంధ్ర మహాసభ మాడపాటి హన్మంతరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సభలో బద్దం ఎల్లారెడ్డి అగ్రభాగాన ఉన్నారు. ఇక్కడ తీసుకున్న కీలక నిర్ణయాలతో విముక్తి పోరాటం ఉవ్వెత్తున ఎగిసింది. ఉద్యమ స్వరూపాన్నే మార్చింది. సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, పి.వి.నర్సింహారావు, కె.వి.రంగారెడ్డి

లాంటి వారితో జిల్లాలోని పలువురు నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. గెరిల్లా దళాలకు మానాల క్యాంపులో శిక్షణ ఇస్తూ.. పోరాటానికి బాటలు వేశారు.

1948 మార్చి 12న ఇల్లంతకుంట పోలీసు క్యాంపుపై సాయుధ ఉద్యమకారులు దాడి చేసి ఎస్సైతో సహా ఆరుగురు పోలీసులను హతమార్చారు. ఈ దాడితో గెరిల్లా తరహాదాడులకు తెలంగాణ ఉద్యమకారులు తెగించి తెగువను చాటుకున్నారు.

గాలిపెల్లిలో బద్దం ఎల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. నిజాం తాబేదార్లు దేశాయిలు, జమీందార్లు, దేశ్‌ముఖ్‌లు, పటేల్, పట్వారీలు ప్రజలను శ్రమదోపిడీ చేస్తూ.. పెత్తనం చలాయించేవారు. వీటిపై ఎల్లారెడ్డి తిరుగుబాటు చేశారు.

పేదల అప్పు పత్రాలను పెత్తందార్ల నుంచి తెచ్చి ప్రజల సమక్షంలో కాల్చివేశారు. ఇది జీర్ణించుకోలేని నిజాం పోలీసులు ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపుతూ నిర్బంధాన్ని అమలు చేశారు.

గాలిపెల్లిలో పోలీసులు కాల్పులు జరపగా పదకొండు మంది ఒకేరోజు అమరులయ్యారు. నిజాం సాగించిన మారణహోమానికి గాలిపెల్లి నేల రక్తంతో తడిసి బలిపీఠమైంది. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఎల్లారెడ్డి ముఖ్యభూమికను పోషించారు.

సొంత భూములు పంచిన దానశీలి..గాలిపెల్లిలో తన సొంత భూములను బీదలకు పంచడంతో పాటు.. సిరిసిల్ల ప్రాంతాల్లో దున్నేవాడిదే భూమి ఉద్యమాన్ని రగిలించారు. నిజాయితీగా ఉంటూ...అంతే నిబద్ధతతో పనిచేశారు.

స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఎల్లారెడ్డి మద్రాసులో అరెస్ట్ అయి మూడు నెలల జైలుశిక్షను అనుభవించారు. జైలు నుంచి వచ్చిన ఎల్లారెడ్డి కరీంనగర్ జిల్లాలో విముక్తి పోరాటాన్ని సాగించారు.

తొలి ఎన్నికల్లోనే...1951లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో నాటి సోషలిస్ట్ పార్టీ సభ్యుడు జువ్వాడి గౌతంరావును రెండవ స్థానంలో, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన పి.వి.నర్సింహారావును 3 వ స్థానంలో నిలిపి ఎన్నికల్లో తొలి విజయాన్ని సాధించారు ఎల్లారెడ్డి. అప్పుడు ప్రత్యర్థి అయిన పి.వి.నర్సింహారావు ఆ తరువాత భారత ప్రధానిగా పని చేశారు.

ఎల్లారెడ్డి 1956లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పని చేశారు. 1958లో బుగ్గారం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. రెండోసారి 1972లో ఇందుర్తి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఒక్కసారి ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన బద్దం ఎల్లారెడ్డి నిజాయితీ గల నేతగా.. ప్రజల్లో పేరు తెచ్చుకున్నారు. బస్సులోనే ప్రయాణిస్తూ.. సామాన్యులతో కలిసిపోయేవారు. ఆయన స్ఫూర్తిగా.. బద్దం ఎల్లారెడ్డి స్ఫూర్తిగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి.వై.నగర్ పేరుతో కార్మిక క్షేత్రం ఉంది. కరీంనగర్‌లో బద్దం ఎల్లారెడ్డి భవన్ ఉంది.

1979లో ఎల్లారెడ్డి తుది శ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కొడుకులు రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, ఒక కూతురు విజయ ఉన్నారు. ప్రజాజీవనంలో నేటి తరం నేతలకు బద్దం ఎల్లారెడ్డి స్ఫూర్తిగా నిలుస్తారు.

వెదిరే రామచంద్రారెడ్డి ఆలోచనల్ని ఆచరణ వైపు నడిపించాడు, ఆచరణలో ఫలితం ఆశించాడు ఫలితంలో అందరి క్షేమానికై తపించాడు –అతడి చేతికి ఎముక లేదు...అతడి దానగుణానికి సాటిలేదు... అతడే దేశం గర్వించదగిన భూదాన్

రామచంద్ర రెడ్డి !

తెలంగాణ రాష్ట్రం ఉద్యమాల ఖిల్లా నల్లగొండ జిల్లా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలో 1905 జూలై 13 నరామచంద్రారెడ్డి జన్మించారు. తండ్రి నరసారెడ్డి.తల్లి లక్ష్మి నరసమ్మ.వీరిది భూస్వామ్య కుటుంబం. ఈ దంపతులకు మొత్తం తొమ్మిది మంది సంతానం. వీరిలో ముగ్గురు ఆడపిల్లలు.... మాణిక్యదేవి విమలాదేవి సీతాదేవి. ఆరుగురు మగసంతానం....రామచంద్రారెడ్డి,రాణాప్రతాప్ రెడ్డి , లక్ష్మణరెడ్డి ,మన్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి,నారాయణ్ కరణ్ రెడ్డి.

రామచంద్రా రెడ్డి గారికి , ఐదుగురు కొడుకులు ముగ్గురు కూతుళ్ళు.

పూణేలోని ఫెర్గూసన్ లా కాలేజీలో 1935 – 1938 లో వీరు న్యాయశాస్త్రం అభ్యసించారు. న్యాయవాదిగా కొన్నాళ్ళు కొనసాగి తరువాత ఉద్దేశ్య పూర్వకంగా వృత్తి నుండి తప్పుకున్నాడు.సామాజిక సంస్కరణల కోసం పనిచేయడం ప్రారంభించాడు

చఉద్యమాలు

ఉద్యమాల ఖిల్లా ప్రసిద్ధి పొందిన నల్లగొండ జిల్లాలో మొదట చసాయుధరైతాంగబిపోరాటం, ఆతర్వాత చభూదానోద్యమం జరిగాయి.ఈ రెండు పరస్పర విరుద్ధమైన ఉద్యమాలు.

సాయుధ పోరాటానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. భుదానోద్యమానికి వెదిరె రామచంద్రారెడ్డి ఆధ్యులుగా ఘనత సాధించారు. ఇక్కడ విశేషం ఏమంటే ఈ నాయకులు ఇద్దరూ బావా –బావమరుదులు.

రామచంద్రారెడ్డి చెల్లెలు సీతాదేవిని రావి నారాయణరెడ్డి వివాహం చేసుకున్నారు. ఇద్దరూ ప్రజాసేవ కోసం పాటుపడటం విశేషం.

ఈ సాయుధ రైతాంగ పోరాటంలో భూమిని సేకరించి, నిరు పేదలకు పంచాలనే సంకల్పం ఊపిరి పోసుకుంది. సామరస్యంగా శాంతియుతంగా , భూస్వాముల నుండి భూమిని సేకరించి పంచడం భూదాన ఉద్యమం.

చభుదానోద్యమం

మొత్తం భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ ప్రాంతంలో ఆచార్య వినోభాభావే ప్రారంభించిన భూదాన్ ఉద్యమంలో భాగంగా 1951 వ సంవత్సరంలో నిరుపేదలకు భూమిని దానం చేసిన మొదటి భూస్వామి వేదిరే రామచంద్రారెడ్డి.చరిత్రలో వీరి పేరు చెరగని సంతకం !

1951 ఏప్రిల్ 18 న తన మహాత్మాగాంధీ మార్గ దర్శకత్వంలో శాంతి పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లా పోచంపల్లి మండలంలో

ఆచార్య వినోబాభావే ప్రవేశించారు.ఈ ఊరు చేనేత పరిశ్రమకు పుట్టినిల్లు. గామస్తులు అతడిని ఒక సంఘసేవకుడిగా ప్రజా బంధువుగా స్వాగతించారు. కొంత కాలం అతడు పోచంపల్లిలోనే ఉన్నాడు. ప్రజల కష్ట సుఖాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసాడు. ఈ క్రమంలో పోచంపల్లికి సమీపంలోని హరిపురం గ్రామంలోని 40 మంది హరిజన కుటుంబాలను వినోభాభావే కలుసుకన్నాడు. వారి కష్టాలను తెలుసుకున్నాడు. కష్టాలకు కారణం భూమి లేకపోవడనే అని గ్రహించాడు. కాగా వారికి భూములు ఇప్పించడం సులువు కాదు, అయినప్పటికీ ప్రయత్నం చేసాడు. మరుసటి రోజే సమావేశం ఏర్పాటు చేసాడు.

సగం తరి (తడి) భూములు మరియు ఇంకో సగం షెలక (పొడి ) భూములు కావాలని ఆ గ్రామస్థులు

# డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి రాష్ట్రపతి పతకం





ఆంధ్రప్రదేశ్ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డికి రాష్ట్రపతి ఉత్తమ పోలీస్ సేవా పతకం లభించింది. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల వేళ కేంద్ర హోం శాఖ ఈ అవార్డును ప్రకటించింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు ఉత్తమ సేవలు 2020 సంవత్సరానికి ఈ పురస్కారం దక్కింది.

ఈ పతకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున అందుకున్నారు.

1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రస్తుతం రాష్ట్ర డీజీపీగా పనిచేస్తున్న సంగతి తెల్సిందే. రాజేంద్రనాథ్‌రెడ్డి గతంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌తోపాటు పలు హోదాల్లో విధులు నిర్వహించారు.

రిటైర్డ్ ఏఎస్పీ నల్లమిల్లి వెంకటరెడ్డి తన సర్వీస్ కాలంలో అందించిన ఉత్తమ సేవలకు కేంద్ర హోం శాఖ ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపీఎం) ప్రకటించింది. సబ్ ఇన్‌స్పెక్టర్ 1989 బ్యాచ్‌కు చెందిన వెంకటరెడ్డి పోలీస్ శాఖలో విశిష్టమైన సేవలందించారు.

సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీగా అనేక హోదాల్లో విధులు నిర్వర్తించిన ఆయన పోలీస్ శాఖలో తనదైన ముద్ర వేసుకున్నారు.

విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేశారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో గతేడాది ఆయన అందించిన సేవలకు కేంద్రం ఈ అవార్డును ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా వెంకటరెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

# పాత్రికేయ, రాజకీయాల సమకోణం సోలిపేట రామలింగారెడ్డి

సోలిపేట రామలింగారెడ్డి (అక్టోబరు 2, 1961 – ఆగస్టు 6, 2020) తెలంగాణ రాష్ట్రంకు చెందిన రాజకీయ నాయకుడు, పాత్రికేయుడు.
తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున 2004, 2008 (ఉపఎన్నిక)లలో దొమ్మాట శాసనసభ నియోజకవర్గం నుండి 2014, 2018 ఎన్నికల్లో దుబ్బాక శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందాడు.

రామలింగారెడ్డి 1961, అక్టోబరు 2న సిద్ధిపేట జిల్లా, దుబ్బాక మండలం, చిట్టాపూర్ లో జన్మించాడు. రామలింగారెడ్డికి సుజాతతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు సతీష్ రెడ్డి, ఒక కుమార్తె ఉదయశ్రీ ఉన్నారు.

పాఠశాల స్థాయిలోనే ఉద్యమాలపై ప్రేమ పెంచుకున్న రామలింగారెడ్డి, ఇంటర్ తరువాత అర్.ఎస్.యు. (రాడికల్ స్టూడెంట్స్ యూనియన్) జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాడు. ప్రజా సమస్యల్లో పాలుపంచుకుంటూ వస్తున్న క్రమంలో పోలీసుల నుంచి కూడా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి.

1991లో టాడా కేసు పెట్టారు. విప్లవ సాహిత్యంతోపాటు బాంబులు దొరికాయని, నక్సలైట్ గా పనిచేస్తున్నాడని కేసు పెట్టి నిర్బందంలో ఉంచి చిత్రహింసలకు గురిచేశారు.

నాలుగు రోజులకు సెంట్రల్ జైల్ కు తరలించారు, ఈ క్రమంలోనే దేశ, రాష్ట్రంలో జర్నలిస్టులు, ప్రజాసంఘాలు ఉద్యమాలు చేపట్టాయి. లండన్ లో కూడా ఉద్యమాలు జరిగాయి.
కేంద్ర మానవ హక్కుల కమిషనర్ రంగరాజన్ జోక్యంతో కోర్టు విచారణలో పోలీసులు తప్పుడు కేసు పెట్టారని తేలడంతో నిర్దోషిగా బయటకు వచ్చాడు.

1983 తరువాత ఉదయం దినపత్రికలో రిపోర్టర్ గా చేరాడు. వార్త రిపోర్టర్ గా కొనసాగుతూ ఎపియుడబ్ల్యుజె (జర్నలిస్టు యూనియన్) జిల్లా అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేశాడు. జహీరాబాదులో, సిద్ధిపేటలో వార్త రిపోర్టర్ గా పనిచేశాడు.

సుమారు 25 ఏళ్ళు పాత్రికేయుడిగా పనిచేసిన రామలింగారెడ్డి కేసీఆర్ పిలుపుమేరకు రాజకీయాల్లోకి వచ్చాడు. 2004లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో దొమ్మాట శాసనసభ నియోజకవర్గం నుండి పోటిచేసి ఎన్నికై తొలిసారిగా శాసనసభలో అడుగుపెట్టాడు.

2008 ఉపఎన్నికల్లో కూడా ఎన్నికయిన రామలింగారెడ్డి, 2009 ఎన్నికల్లో ఓడిపోయాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో దుబ్బాక శాసనసభ నియోజకవర్గం నుండి పోటిచేసి కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు ముత్యంరెడ్డిపై 37,925 ఓట్ల తేడాతో గెలుపొందాడు.

2018లో జరిగిన ముందస్తు తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి మద్దుల నాగేశ్వరరెడ్డిపై 62,500 ఓట్ల తేడాతో గెలుపొందాడు. శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్‌గా కూడా పనిచేశాడు.

అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రామలింగారెడ్డి 2020, ఆగస్టు 6న గుండెపోటుతో మరణించాడు.

❊

నాయకుడుగా పేరు తెచ్చుకున్నాడు. కాంగ్రెస్ పార్టీలో, స్వాతంత్రోద్యమంలో ముఖ్యపాత్ర వహిస్తూ మైసూరు రాష్ట్రంలో ముఖ్యవ్యక్తి అయినాడు. ఉద్యమంలో పోరాట పటిమతో బ్రిటీషు వారికి కొరకరాని కొయ్య అయినాడు. ఈయన చేసిన స్వాతంత్ర పోరాటం ఒక ఎత్తైతే, కార్మికులను కర్షకులను సమీకరించి చేసిన పోరాటాలు మరొక ఎత్తు.

1938లో సత్యాగ్రహ సమరంలో అరెస్టయినాడు. కె.జి.ఎఫ్. బంగారు గని కార్మికుల సత్యాగ్రహంలో పాల్గొని చరిత్ర సృష్టించాడు. 1940లో ప్రజా ప్రతినిధుల సభలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందాడు.

1942 గాంధీజీ పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ప్రాంతీయ నాయకత్వం వహించి 12.8.1942న అరెస్టు కాబడ్డాడు. 1944లో విడుదలైనాడు. 1944లో న్యాయ విధానసభలో పోటీచేసి గెలుపొందాడు.

1946లో మైసూరులో 6వ మైసూరు కాంగ్రెస్ పార్టీ మహాసభకు అధ్యక్షుడై పార్టీకి సమర్థ నాయకత్వం వహించి మైసూరు రాష్ట్రానికి ముఖ్య నాయకుడైనాడు. భారత రాజ్యాంగ (నిర్మాణ) శాసన సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైనాడు. భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైనాడు.

స్వాతంత్ర్యానంతరం మైసూరు సంస్థానాధిపతి తన సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయటాన్ని వ్యతిరేకించగా మైసూరు సంస్థ దివాన్ రామస్వామి మొదలియార్ తో చర్చలు జరిపి సామరస్యంగా మైసూరును భారతదేశ సార్వభౌమాధికారం క్రిందకు తెచ్చాడు. తదుపరి స్వతంత్ర భారతదేశంలో మైసూరు రాష్ట్రానికి 24.10.1947న ప్రథమ ముఖ్యమంత్రి అయినాడు. 30.03.1952 వరకు పదవి దేదీప్యమానంగా నిర్వహించాడు. రాజధానిని మైసూరు నుండి బెంగుళూరుకు మార్చాడు. 1952-57లో రాజ్యసభ సభ్యుడుగా రాణించాడు.

కేంద్రంలో పారిశ్రామికశాఖా మంత్రిగా చేశాడు. ఎన్నో కర్మాగారాలు ఏర్పాటు చేయించాడు. 1957-62లో కోలారు లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికై కేంద్రమంత్రియై గృహనిర్మాణ శాఖను నిర్వహించాడు. 1961-63లో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖను నిర్వహించారు.

ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ స్థాపింపజేశారు. 1963-64 లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఉన్నారు. బెంగళూరులో విధానసౌధ నిర్మాణానికి నెహ్రూ గారిచే 13.07.1951న శంఖుస్థాపన చేయించారు.

తన హయాంలో బెంగుళూరులో హెచ్.యం.టి, బి. హెచ్.ఇ.ఎల్, రాంచి, భిలాయ్, దుర్గాపూర్ ఇనుము-ఉక్కు కర్మాగారాలు, తమిళనాడుకు నైవేలి లిగ్నైటు కర్మాగారాలు ఏర్పాటు చేయించాడు.

కేంద్ర గృహనిర్మాణ శాఖామంత్రిగా, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రిగా పదవులు నిర్వహించి సమర్థ ప్రజా నాయకుడుగా, పాలనాదక్షుడుగా, రాజతంత్రజ్ఞునిగా, కేంద్ర నాయకులలో పేరుగాంచాడు. ❈

# సాయుధ పోరాటానికి ఆయుధ సేకరణ ధీరురాలు - గంగసాని ఆండాళమ్మ

ఆస్తులు అంతస్తులు కాదు, ప్రజాజీవనంలో సంక్షేమం ముఖ్యం.గడిలో దొరసాని జీవితం కాదు, ఎండల్లో బగ్గుల్లో దీనుల జనుల గొడుగై నిలబడటం ముఖ్యం. నౌకర్ల మధ్య టూగు టుయ్యాలలు కాదు, మమత ఒక్కటి స్ఫూర్తిగా బీదసాదల సాదుకోవడం ముఖ్యం...ఆమె....ఒక వీరనారి...గంగసాని అండాలమ్మ...!

లాలించే చేతులు ఆయుధాలు స్పృశించిన వేళ,ఆమె త్యాగం... ధైర్యం.... తెగింపు... సాయుధ చరిత్రలో ఒక అధ్యయనం అయ్యింది...ముందుండి నడిచిన ధీరులను వెనక్కి నెట్టింది ఎవ్వరు?మరుగున పడిన చరిత్రలో మకుటం లేని నాయకురాలు ఆండాళమ్మ....!

జనగామ ప్రాంతంలో లేవిగల్లాకు వ్యతిరేకంగా ఉద్యమించి రైతాంగాన్ని పోరాటబాట పట్టించిన చైతన్యశీలి.... సాయుధ పోరాట పునాదుల్లో భాగస్వామ్యం వహించిన విప్లవాగ్ని...ఆర్యసమాజ్ నాయకుడుగా కాంగ్రెస్ నాయకుడిగా,తర్వాత కరుడుగట్టిన కమ్యూనిస్టుగా నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రమహాసభలో తన వంతు పాత్ర నిర్వర్తించి....జనగామప్రాంతం శాసనసభ్యులుగా పనిచేసిన ప్రజలమనిషి గబ్బేట గోపాల్రెడ్డి (గంగసాని) జీవన సహచరి ఆండాళమ్మ.

నల్లగొండ జిల్లా బొందుగుల గ్రామ వాస్తవ్యులు, బొందుగుల వెంకట్రామారెడ్డి, వెంకటనర్సమ్మ దంపతులకు 1919 లో అండాలమ్మ జన్మించారు. కొలనుపాక గ్రామంలో ఉర్దూ మీడియంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. తర్వాత ఆనాటి కాల పరిస్థితుల్లో ఇంటి వద్ద నుండే ఉర్దూ లోనే పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించింది.

గంగసాని గోపాల్ రెడ్డితో ఆండాలమ్మకు మేనరిక వివాహం జరిగింది. గోపాల్ రెడ్డికి స్వయానా అక్క కూతురు ఆండాలమ్మ. ఇద్దరూ ఒకరిని ఒకరు ఎంతో ఇష్టపడ్డారు.

బయటకి చెప్పుకోకపోవడం వల్ల ఆలస్యంగా వీరి పెండ్లి 1938 లో జరిగింది.గోపాల్ రెడ్డి అన్న మంగారెడ్డి గారు ఇరువురి ఇష్టప్రకారం ముందుండి ఆర్యసమాజ్ ప్రకారం వివాహం జరిపించారు.

పెళ్లయిన ఆరు రోజులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన సత్యాగ్రాహిగా గబ్బేట గోపాల్ రెడ్డిని నిజాం సర్కారు అరెస్టు చేసింది. అరు నెలలు గోపాల్ రెడ్డి గారు జైల్లో ఉండిపోయారు.

ముఖ్యంగా భర్త అరెస్టుతో అండాలమ్మ బాధ పడలేదు. అందోళన చెందలేదు. జైలు నుండి తన భర్త ఎప్పుడు బయటకి వస్తాడో తెలియని పరిస్థితుల్లో ప్రజల కోసం.... ప్రజలు కోరుకున్న రాజ్యం కోసం..... శ్రమిస్తున్న భర్త ఆశయాలను నెరవేర్చడానికి నడుం బిగించింది.

ఇందుకు పెండ్లికి ముందు వున్న పోరాట నేపథ్యం అండాలమ్మకు ఉపకరించింది.ధైర్యంగా ఆనాటి రాజకీయ సామాజిక పరిస్థితుల్లో నిజాం వ్యతిరేక పోరాటంలో అడుగు పెట్టింది.

అండాలమ్మ చదువుకుంటున్న సమయంలో కొలనుపాకలో గ్రంథాలయోద్యమం జరిగింది.

బహిరామియా గ్రంథాలయం 1921 ఏప్రిల్ 6 న కొలనుపాకలో స్థాపించబడింది.ఇది తెలంగాణలో మొదటి గ్రంథాలయం .ఈ గ్రంథాలయం అనుబంధంగా తర్వాత జరిగిన గ్రంథాలయోద్యమాలలో ఆండాళమ్మ పాల్గొన్నది. ఫలితంగా పలుచోట్ల గ్రంథాలయాల స్థాపన జరిగింది.

తెలుగు వారి చరిత్రను వివరించే పుస్తకాలను తెలుగు భాషలోనే రచించి, వాటిని గ్రంథాలయాలలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో జరిగిన గ్రంథాలయ ఉద్యమంలో అండాలమ్మ పాల్గొన్నారు.అక్కడే అండాలమ్మకు పుస్తకాలు చదివే అలవాటుతో పాటుగా పోరాట నైజం ఏర్పడింది.

ఈ నైజమే పెళ్లయిన వెంటనే భర్త అరెస్టు అయినప్పుడు మనో నిబ్బరాన్ని అందించింది. భర్త ఆశయాల కోసం ముందుకు నడిపించింది. ఇదే తర్వాత కాలంలో భర్త అండదండలతో సాయుధ పోరాటానికి కావలసిన ఆయుధాల సేకరణ వరకు నడిపించింది.

ఆనాటి సామాజిక రాజకీయ పరిస్థితుల్లో నిజాం సర్కారు గంగసాని కుటుంబం కొనసాగిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక చర్యలపై గర్రుమంది.. గ్రామాన్ని ఏక త్రాటి మీద నడిపిస్తూ సర్కారును దిక్కరిస్తూ ముందుకు సాగడాన్ని జీర్ణించుకోలేక పోయింది.

ఈ క్రమంలో 1940 లో ....” గబ్బేట గ్రామానికి చెందిన గంగసాని కుటుంబం అత్యంత ప్రమాదకరమైనది “ గా ప్రకటిస్తూ గబ్బెట గ్రామంలో కేవలం గంగసాని కుటుంబం లక్ష్యంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసింది. గంగసాని కుటుంబం గ్రామం దాటి వెళ్ళకూడదని నిషేదాజ్ఞలు జారీ చేసింది.

ఈ పరిస్థితిలో గోపాల్ రెడ్డి అండాలమ్మ దంపతులు పోలీసుల కళ్ళు గప్పి మారువేషంలో విజయవాడ నగరం చేరుకున్నారు. అప్పట్లో తెలంగాణ హైదరాబాద్ రాజ్యంగా కొనసాగుతుండగా.... విజయవాడ బ్రిటిష్ ఇండియాలో అంతర్భాగంగా ఉన్నది. విజయవాడ కేంద్రంగా తెలంగాణ ప్రాంతానికి సంబందించిన కమ్యూనిస్ట్ కార్యకలాపాలు కొనసాగేవి.

గోపాలరెడ్డి దంపతులు విజయవాడ చేరుకున్నాక భద్రతా కారణాల దృష్ట్యా వేర్వేరుగా జీవించడం మొదలెట్టారు. ఆండాళమ్మ తెనాలిలో ఉండగా, గోపాల్ రెడ్డి గారు విజయవాడలోనే కమ్యూనిస్ట్ పార్టీ నుండి వెలువడుతున్న ప్రజాశక్తి పత్రికలో ఎడిటోరియల్ బోర్డులో చేరారు.

నిజాం ప్రభుత్వంతో బ్రిటిష్ ప్రభుత్వానికి స్నేహపూర్వక సంబంధ బంధవ్యాలు ఉన్నాయి. కాబట్టి గోపాల్ రెడ్డి దంపతులపై నిఘా వేసిన నిజాం సర్కారు బ్రిటిష్ ప్రభుత్వ సహకారం కోరింది.

ఈ పరిస్థితిలో ఆంధ్రప్రాంతంలో తెలంగాణ యాస మాట్లాడుతున్న అండాలమ్మను బ్రిటిష్ ఇండియా పోలీసులు అనుమానస్పదంగా భావిస్తూ అరెస్టు చేశారు. విచారణ తర్వాత ఆమెను గంగసాని ఆండాళమ్మగా నిర్ధారిస్తూ జైలుకి పంపారు. అప్పటికి ఆమె గర్భవతి. ఆండాళమ్మ జైలులోనే తన మొదటి సంతానానికి జన్మ ఇచ్చింది. ఆ తర్వాత జైలు నుండి

విడుదలై గబ్బేటకు చేరుకుంది. అక్కడ కొన్నాళ్ళు ఉండి, ఆ తర్వాత మళ్ళీ మెల్లగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొనడం మొదలెట్టింది.ప్రజా ఉద్యమాల్లో పాల్గొనే సమయంలో అండాలమ్మ తన కుమారుడిని భద్రత కోసం పార్టీ వాళ్ళకు అప్పగించి వెళ్ళేది.

గోపాల్ రెడ్డి మాత్రం విజయవాడలోనే ఉండిపోయారు. తర్వాత ఆండాళమ్మ కూడా ప్రజా ఉద్యమాలు జరుపుతూనే విజయవాడ చేరుకుంది.

1946 ప్రాంతంలో తెలంగాణ పోరాట వీరులకు ఉద్యమకారులకు తప్పనిసరిగా ఆయుధాలు అవసరం ఏర్పడింది. ఆయుధాలు మహారాష్ట్ర మద్రాసు ప్రాంతాల్లో దొరుకుతాయి.

ఆండాళమ్మకు ఉర్దూ మీద మంచి పట్టు ఉన్నది. ఈ కారణంచేత స్త్రీల మీద ఎవ్వరికీ అనుమానం రాదనే ఉద్దేశంతో గోపాల్ రెడ్డి తన భార్య అండాలమ్మ ఆయుధాలు సేకరించడం కోసం కమ్యూనిస్ట్ పార్టీ ఆంధ్ర మహాసభ నుండి నియమించాడు.


ఆయుధాలు సేకరించడం , నాణ్యత తనిఖీ, ఇవన్నీ కొనసాగించడానికి అప్పట్లో ఒక స్క్వాడ్ ఉండేది. ఇందులో సభ్యులు అందరూ ఆయుధ నిపుణులు. స్క్వాడ్ నాయకత్వంలో అండాలమ్మ రహస్యంగా ఆనాటి బొంబాయి మద్రాసు నగరాలకు వెళ్ళి ఆయుధాలు తీసుకువచ్చేది.

నిపుణులు మారువేషాల్లో సాధారణ ప్రజలుగా ఎవ్వరికి అనుమానం రాకుండా ఆమెను అనుసరించే వాళ్ళు. సేకరించిన ఆయుధాలను విజయవాడకు చేర్చేది. అక్కడి నుండి తెలంగాణ ప్రాంతానికి సరఫరా అయ్యేవి.

సాయుధ పోరాటం 1947 సెప్టెంబర్ నెలలో ప్రారంభం కాగా, అందుకు కావాల్సిన శక్తివంతమైన వందలాది ఆయుదాలను 1946 నుండి సేకరించి తన స్త్రీశక్తిని నిరూపించింది అండాలమ్మ.

1946 నుండి 1952 వరకు విజయవాడలోనే గడిపి ఉద్యమానికి సహకరించిన అండాలమ్మ దళాల్లో మాత్రం పని చేయలేదు. దళాలకు కావాల్సిన ఆయుధాలను మాత్రం సమాకూర్చింది.

ఊరు గడప గడపను తట్టిలేపి ఊరునే ఉద్యమం చేసింది వీరి కుటుంబం. ఊరి పేరునే ఇంటిపేరుగా మలుచుకున్న త్యాగధనులు వీరు....!





తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర వహించిన ఈ గంగసాని కుటుంబమే ఒక పెద్ద చరిత్ర. గంగసాని రాంచంద్రారెడ్డి, రంగమ్మ గార్లు ఇంటి పెద్దలు.

కుటుంబంలో పెద్దవాడు మంగారెడ్డి....గ్రామ దొరగా, ప్రజలమనిషిగా, నిజాం వ్యతిరేకిగా, ఆంధ్రమహాసభ చురుకైన కార్యకర్తగా కొనసాగాడు. మంగారెడ్డి పెద్ద కొడుకు తిరుమలరెడ్డి దేవరుప్పల చీఫ్ దళకమాండర్‌గా పనిచేస్తూ నిజాం సర్కారు చేతిలో హత్యకు గురయ్యాడు. రెండవ కొడుకు మోహన్‌రెడ్డి దళకమాండర్‌గా పనిచేసాడు.

మూడవ కొడుకు సత్యపాల్‌రెడ్డి కొరియర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మంగారెడ్డి తమ్ముడు గోపాల్ రెడ్డి.ఉద్యమ ప్రవాహమై సాగినవాడు.ఆస్తిని ఉద్యమం కోసం పేదల కోసం ధారపోసి మధ్యతరగతి జీవితం గడిపిన వాడు.

గోపాల్‌రెడ్డి భార్య ఆండాలమ్మ. ఆయుధ సేకరణ, కీలక నాయకుల రహస్య స్థావరాల ఏర్పాటులో సమర్థవంతంగా పనిచేసింది.

గోపాల్‌రెడ్డి అండాలమ్మ దంపతులకు ఆరుగురు సంతానం. నలుగురు మగపిల్లలు....రఘుపాల్, మనోహర్, రవీందర్, సంపత్ లు. ఇద్దరు ఆడపిల్లలు.... హేమలత, ప్రేమలతలు . వీరిలో రఘుపాల్ సీపీఐ(ఎం) పార్టీలో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు.

ఆండాలమ్మ పోరాట కాలం నుండి భర్త సహకారంతో ప్రత్యక్ష రాజకీయ ఉద్యమాల్లో పాల్గొంటు వచ్చింది. తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన సాయుధ

**( తరువాతి భాగం 45 వ, పేజీలో )**

# పరిమళించిన మానవత్వం



విద్యార్థిని చదువు మధ్యలో ఆగిపోకుండా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి రూ.50 వేలు సాయం చేసి మరోసారి ఉదారతను చాటుకున్నారు.

తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన సుధాకర్‌నాయుడు, విజయ దంపతుల కుమార్తె జ్యోత్స్న మదనపల్లెలో ఓ ప్రైవేటు కళాశాలలో బీఫార్మసీ చివరి సంవత్సరం చదువుతోంది. వారిది పేద కుటుంబం కావడంతో చదువుకు ఇబ్బంది కలిగింది. వారు బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని కలిసి తమ గోడును వినిపించారు.

స్పందించిన రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. విద్యార్థినికి ల్యాప్‌ట్యాప్‌ను ఈ నెల 20వ తేదీన తీసిస్తానని హామీ ఇచ్చారు. మధ్యలో చదువు ఆగిపోకుండా సాయం అందిస్తానని వెల్లడించారు. సుధాకర్‌నాయుడు దంపతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో సీనియర్ జర్నలిస్ట్ గోపాల్‌రెడ్డి దుర్మరణం

రాయల సీమాంధ్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, తిరుపతి పట్టణానికి చెందిన మబ్బు గోపాల్‌రెడ్డి(75) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.



శ్రీవారి బ్రహ్మోత్సవాలను కవర్ చేసేందుకు తిరుమల వచ్చిన గోపాల్‌రెడ్డి బుధవారం రాత్రి బైక్‌పై తిరిగి తిరుపతికి వెళుతుండగా మొదటి ఘాట్ రోడ్డులోని 12వ మలుపు వద్ద కిందపడి రక్షణ గోడను ఢీకొట్టారు.

తీవ్రంగా గాయపడిన ఆయనను తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. పలు ప్రముఖ దిన పత్రికల్లో పనిచేసిన గోపాల్‌రెడ్డి.. ప్రస్తుతం యూట్యూబ్ చానల్ నడుపుతున్నారు.

ఆయన మృతి పట్ల టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డిలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

**సంతాపం తెలిపిన సజ్జల**

సీనియర్ జర్నలిస్ట్ మబ్బు గోపాలరెడ్డి మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. గోపాలరెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

పురాణాల్లో ధర్మరక్షణ, లోక కల్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన దేవర్షి నారద మహర్షి పాత్రికేయులందరికీ రోల్‌మోడల్‌గా ఉన్నారని, నేటి పాత్రికేయులు సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని తెలంగాణ, హర్యానా ప్రభుత్వాల సలహాదారు వెంకట్ చంగవల్లి అన్నారు.

సమాజంలో జరిగే అన్యాయాలు, అవినీతిని ప్రశ్నించే శక్తి ఒక్క పాత్రికేయులకే ఉందని చెప్పారు. సమాచార భారతి తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో దేవర్షి నారద జయంతిని నిర్వహించారు.

గురువారం కరకంబాడిరోడ్డులోని గోవింద ధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, మాజీ ఎంపి చింతామోహన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి వలిగళం గోపి, జిల్లా అధ్యక్షులు శ్రీధర్, సురేంద్రబాబు, తులసిరామ్, శ్రీను తదితరులు నివాళులర్పించారు. ❊

ఢిల్లీలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యుజే) ఢిల్లీ కమిటీ సభ్యులను న్యూఢిల్లీలోని తన నివాసానికి ఆహ్వానించారు.

అధ్యక్షుడు నాగిళ్ల వెంకటేష్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయి రెడ్డి జర్నలిస్టులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల రద్దు చేసిన రైల్వే పాసుల వ్యవహారాన్ని జర్నలిస్టులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఈ అంశంపై వచ్చే శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని విజయసాయి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఆయన రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు సేవలందిస్తున్న జర్నలిస్టులకు అనేక సమస్యలున్నాయని, వాటి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైనందున కమిటీ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా కప్పి సన్మానించారు.

కరోనా ఆపత్కాలంలోనూ తమకు అండగా నిలిచిన విజయసాయిరెడ్డికి అందరూ ధన్యవాదాలు తెలిపారు. జబ్బార్ నాయక్?తో పాటు సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, ఆచార్య శరత్ చంద్ర, గోపీకృష్ణ, అశోక్‌రెడ్డి, నాగరాజు, ప్రభు, లింగారెడ్డి,

( 41 వ, పేజీలోని భాగం తరువాత )

పోరాటానికి ఆయుధాలు బాధ్యతగా సమీకరించింది. పోరాటం విరమణ తర్వాత సాధారణ జీవితంలోకి వచ్చాక గబ్బేట గ్రామ సర్పంచ్‌గా కొంతకాలం పనిచేసింది శక్తి వంతమైన మహిళా నాయకురాలిగా తన జీవితం చివరి వరకు ప్రజల కోసం సేవలు అందిస్తూ వచ్చింది.

ఆండాళమ్మకు మొదటి నుండి పుస్తకాలు చదివే అలవాటు ఉండేది. మహనీయుల చరిత్రలు, పోరాట గాథలు , ఆధ్యాత్మిక గాథలు , ఈ పుస్తకాల్లో ఉండేవి. ఆమె పుస్తక పఠనం ప్రత్యేకంగా ఉండేది.

ఒక స్థలాన్ని ఎంచుకుని , అక్కడ సుఖాసనం వేసుకుని కూర్చొని, ముందు ఒక చిన్న బల్లమీద పుస్తకం ఉంచుకుని చదివేది. త్యాగం తన ఊపిరిగా...విలువలు తన హృదయ నాదంగా ... అంకితభావాన్ని ఆరో ప్రాణంగా....

మంచితనం మానవతను లోకమంతా పంచి స్ఫూర్తి నదిలా ప్రవహించిన అండాలమ్మ 2000 సంవత్సరం ఈ లోకాన్ని దాటుకుని వెళ్ళిపోయింది.

సాయుధ పోరాటానికి ఆయుధాలు అందించే క్రమంలో ప్రాణాలకు తెగించి శక్తి వంచన లేకుండా పనిచేసిన ఆండాళమ్మ చరిత్రకు సాయుధ పోరాట చరిత్రలో సరైన స్థానం దక్కక పోవడం విచారకరం. ఎందరో వీరులు మరుగున పడిపోయారు. వీరత్వం తెలియని వాళ్ళు వీరులుగా కొనియాడబడుతున్నారు.

# సమాచార - సమాహారం

## ఐఎన్ఎస్ అధ్యక్షుడిగా కె.ఆర్.పి.రెడ్డి ఎన్నిక

ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ అధ్యక్షుడిగా 'సాక్షి' డైరెక్టర్ కె.రాజప్రసాద్‌రెడ్డి (కె.ఆర్.పి.రెడ్డి) ఎన్నికయ్యారు. ఏడాది పాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు.

డిప్యూటీ ప్రెసిడెంట్‌గా రాకేష్ శర్మ, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రేయస్ కుమార్, కోశాధికారిగా తన్మయి మహేశ్వరి ఎన్నికయ్యారు. ఐఎన్ఎస్‌లో సుమారు 800కి పైగా పబ్లికేషన్లు ఉన్నాయి. పత్రికా రంగం అభివృద్ధికి ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ కృషి చేస్తోంది.



## 'జూనియర్'గా గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు


కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఆయన హీరోగా దర్శకుడు రాధాకృష్ణ ఓ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.

శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జెనీలియా ఓ కీలక పాత్ర పోషించబోతుంది. వారాహి చలన చిత్ర పతాకంపై సాయి కొర్రపాటి నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్‌ని ప్రకటించారు మేకర్స్. ఈచిత్రానికి 'జూనియర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. కిరిటీ బర్త్‌డేని పురస్కరించుకొని శుక్రవారం సినిమా టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ని విడుదల చేశారు. 'చిన్నప్పటి నుంచి మనం ఏదో ఒకటి అయిపోదాం అనుకుంటాం.

మనం అవ్వకపోయినా జీవితం ఏదో ఒకటి చేసేస్తుంది..'అంటూ సాగే ఈ వీడియో గ్లింప్స్ అందరిని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

కన్నడ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్‌రెడ్డి వారసుడు కిరీటి హీరోగా పరిచయం అవుతున్నారు. రాధాకృష్ణన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నటుడు రవిచంద్రన్, జెనీలియా, నితేష్ దేశ్‌ముఖ్, శ్రీలీల తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

బాహుబలి చిత్రం ఫేమ్ సెంథిల్‌కుమార్ చాయాగ్రహణం, దేవీశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రాన్ని వారాహి ఫిలిమ్స్ సంస్థ భారీ ఎత్తున నిర్మిస్తోంది. కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది.




## ఎస్వీ కృష్ణారెడ్డి చేతుల మీదుగా 'గణా' ఫస్ట్‌లుక్

దుర్మార్గుడు ఫేం విజయ్ కృష్ణ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం గణా. సుకన్య తేజు హీరోయిన్స్ నటిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్ తాజాగా రిలీజ్ అయ్యింది.

ప్రముఖ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 'నేను పుట్టింది తూర్పుగోదావరి జిల్లా. ఇప్పుడు అక్కడి నుంచి వచ్చిన మరో వ్యక్తి పేరు కూడా క్రిష్ణారెడ్డే.

కాకపోతే విజయ్ క్రిష్ణా రెడ్డి. విజయ క్రిష్ణా రెడ్డి కృషితో, పట్టుదలతో, దీక్షతో గణా చిత్రాన్ని రూపొందించారు. ఆయన హీరోగా నటిస్తూ కథ, స్క్రీన్ ప్లే, ప్లస్ డైరెక్షన్ కూడా చేశారు.




అంతేకాదు ఆయన ప్రొడ్యూసర్‌గా కూడా. అన్నీ ఆయనే చేస్తూ సినిమా తీయడమంటే మామూలు విషయం కాదు' అని అన్నారు. కాగా రాధా మమతా ప్రెజెంట్స్, ఎస్.కె. ఆర్ట్స్ బ్యానర్స్‌పై విజయ్ కృష్ణ నిర్మించారు.

సుకన్య తేజు హీరోయిన్స్ నటిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్ తాజాగా రిలీజ్ అయ్యింది. ❄

## సైదాపురంలో ఏం జరిగింది?

సైదాపురం గ్రామపెద్దలు మాలీ పటేల్ రాపోలు కొండల్ రెడ్డి , క్యాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి గార్లు గ్రామంలో శాంతి భద్రతలు, ఐక్యత, వీరి లక్ష్యం. ఈ క్రమంలో మొదటినుండి కూడా గ్రామంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా, ముగ్గురిలో ఎవ్వరో ఒకరి ఇంటి తలుపులు తట్టేవారు. కాదనకుండా లేదనకుండా సాయం కోరి వచ్చిన ప్రజలకు పెద్దలు వెన్నుదన్నుగా నిలబడేవారు ఈ పెద్దమనుషులకి సర్కారుతో స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. కానీ ఇది తటస్థం.

1947 డిసెంబర్ నాటికి సాయుధ పోరాటం క్రమంగా ఊపందుకుంటున్నది. క్రమంగా పరిసర ప్రాంతాల్లోనే కాదు సైదాపురం గ్రామంలోనూ రజాకార్ల ఆగడాలు చెదురు మదురుగా ఆరంభం అయ్యాయి. గ్రామాల్లో రజాకార్లు సృష్టించే అలజడికి చేసే అల్లర్లకు, పాల్పడే దొంగతనాలకు, దగా పడ్డ ప్రజలను పెద్దమనుషులు ఎప్పటికప్పుడు తమ వంతుగా ఆదుకుంటున్నారు.

సాయుధ దళాలకు సహకరించడానికి పెద్దమనుషులు మొదట ఒప్పుకోలేదు. ఆంధ్రమహాసభతో సంబంధం లేకుండా తమ గ్రామంలో రక్షణ దళాలు ఏర్పాటు చేసుకోవాలి అనుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సైదాపురం ప్రాంతంలో దళాలు తమ కార్యకలాపాలు జరుపుకోవాలి అంటే గ్రామపెద్దల అండదండలు కావాలి. అందుకే సైదాపురం దళంలో ఉన్న పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కల్లూరి భద్రారెడ్డి గార్లచొరవతో ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు గ్రామపెద్దలను కలిసాడు. ప్రభుత్వం తీరు తెన్నులను వివరిస్తూ సుదీర్ఘ మంతనాలు చేసాడు. ❄

# తెలంగాణ సాయుధ పోరాటయోధులు : భేతి

భేతి సుభాష్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. %ౌ1ర% ఆయన 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచాడు. %ౌ2ర %జననం, విద్యాభ్యాసం

భేతి సుభాష్ రెడ్డి 1963, అక్టోబరు 20న తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం, రామాజీపేట్ గ్రామం లో బేతి చంద్రారెడ్డి, కమలమ్మ దంపతులకు జన్మించాడు. ఆయన సికింద్రాబాద్ మహబూబ్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. %ౌ3ర %సుభాష్ రెడ్డికి స్వప్నారెడ్డితో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

భేతి సుభాష్ రెడ్డి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్ని, తెరాస పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తూ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ గా పని చేశాడు. భేతి సుభాష్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా ఉప్పల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ పై 14169 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యాడు. %ౌ4ర

%భేతి సుభాష్ రెడ్డి 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా ఉప్పల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ పై 48168 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. %ౌ5రౌ6ర

%మల్లాపూర్ డివిజన్ లోని ఎస్.వి.నగర్ బస్తీ ధవాఖాన సమీపంలోని ఓపెన్ ఎయిర్ జిమ్ ఏర్పాటు చేయించాడు.

హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 8లోని జిజి బస్తీలో



# తెలంగాణ – ఆంధ్రప్రదేశ్‌లో పాలనలో మన రెడ్లు

## తెలంగాణ మంత్రివర్గంలో రెడ్లు :

ఇంద్రకరణ్ రెడ్డి అల్లోల (నిర్మల్), విఠల్ రెడ్డి గడ్డం(ముథోల్),ఆశన్నగారి జీవన్ రెడ్డి(ఆర్మూర్), పోచారం శ్రీనివాస రెడ్డి (బాన్సువాడ), రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ (నిజామాబాదు), వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ), దానరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి),పద్మా దేవేందర్ రెడ్డి (మెదక్), భూపాల్ రెడ్డి (నారాయణ్ ఖేడ్), మదన్ రెడ్డి (నర్సాపూర్), జగ్గారెడ్డి (సంగారెడ్డి), మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), సీహెచ్ మల్లారెడ్డి (మేడ్చల్), బేతి సుభాష్ రెడ్డి(ఉప్పల్), మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), దేవిరెడ్డి సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్), సబితా ఇంద్రా రెడ్డి (మహేశ్వరం)కె.మహేష్ రెడ్డి(పరిగి),

పి.రోహిత్ రెడ్డి(తాండూర్), పట్నం నరేందర్ రెడ్డి(కొడంగల్),ఎస్.రాజేందర్ రెడ్డి(నారాయణపేట), సీహెచ్.లక్ష్మారెడ్డి(జడ్చర్ల), ఆలె వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి(వనపర్తి), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి(గద్వాల్), మర్రి జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్), బీరం హర్షవర్ధన్ రెడ్డి (కొల్లాపూర్), శానంపూడి సైదిరెడ్డి (హుజూర్ నగర్), జి.జగదీశ్ రెడ్డి(సూర్యాపేట), కంచర్ల భూపాల్ రెడ్డి (నల్గొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), పైళ్ల శేఖర్ రెడ్డి(భువనగిరి), ఎం.యాదగిరి రెడ్డి(జనగాం), పెద్దిసుదర్శన్ రెడ్డి (నర్సంపేట), చల్లా ధర్మా రెడ్డి(పరకాల), గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి), కె.ఉపేందర్ రెడ్డి(పాలేరు).

## ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో రెడ్లు :

రెడ్డి శాంతి (పాత పట్నం ), తిప్పల నాగి రెడ్డి (గాజువాక ), అన్నం రెడ్డి అదీప్ రాజ్(పెందుర్తి ), డాక్టర్ సతి సూర్యనారాయణ రెడ్డి (అనపర్తి ), ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి (కాకినాడ ), చర్ల జగ్గి రెడ్డి (కొత్తపేట్ ), ఆదిరెడ్డి భవాని ( రాజమండ్రి సిటీ ), ఆళ్ళ రామకృష్ణ రెడ్డి ( మంగళ గిరి), గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( నరసరావుపేట ), కాసు మహేష్ రెడ్డి (గురజాల), పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి (మాచర్ల), బాలినేని శ్రీనివాస్ రెడ్డి (ఒంగోలు), మాగుంట మహిధర్ రెడ్డి (కందుకూర్), కుందూర్ నాగార్జున రెడ్డి (మార్కాపురం), రామిరెడ్డి ప్రతాప కుమార్ రెడ్డి (కావలి), మేకపాటి గౌతమ్ రెడ్డి (ఆత్మకూర్ ), నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి (కోవూర్), కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూర్ రూరల్ ), కాకాని గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి), ఆనం రామనారాయణ రెడ్డి (వెంకట గిరి), మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి),మేడ వెంకట మల్లికార్జున రెడ్డి (రాజంపేట), గడికోట శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి), వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల), పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (కమలాపురం), మూలే సుధీర్ రెడ్డి (జమ్మలమడుగు), రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి (పోద్దుటూర్), సెట్టిపల్లి రఘురామి రెడ్డి (మైదుకూరు), గంగుల బ్రిజేంద్ర రెడ్డి( ఆళ్లగడ్డ), శిల్ప చక్రపాణి రెడ్డి(శ్రీ శైలం), కాటంసాని రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), శిల్ప రవిచంద్ర రెడ్డి (నంద్యాల), కాటసాని రామి రెడ్డి ( బనగానపల్లె),

# లోకోత్తమ యోధుడు మా తరిమెల్ల నాగిరెడ్డి

నాగిరెడ్డి గారి తండ్రి సుబ్బారెడ్డి, తల్లి ఆదిలక్ష్మమ్మ, భార్య లక్ష్మీకాంతమ్మ తమ్ముళ్ళురంగారెడ్డి, కృష్ణారెడ్డి, రావదానరెడ్డిబీ కుమార్తె: సుజాత, చెల్లెళు రమాదేవి, ఉమాదేవి.



తరిమెల నాగిరెడ్డి గారిది అనంతపురం జిల్లా తరిమే గ్రామం. భూస్వామ్య కుటుంబం. తండ్రి కాంగ్రెస్ పార్టీ. భారత రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మరియు నాగిరెడ్డి, బాహబావమరదులు సంజీవరెడ్డి తల్లి తరిమెలవారి ఆడపడుచు. నాగిరెడ్డి పాఠశాల విద్య గ్రామములోనే జరిగింది.

హైస్కూలు విద్య థియోసాఫికల్ హైస్కూలూ అడయాలో, యన్.యన్.యన వరకు రిషివ్యాలీలో, కళాశాల విద్య మద్రాను లయోలా కాలేజిలో, ఎం.ఎ. మరియు లా బెనారెన్ హిందూ విశ్వవిద్యాలయంలో చదివాడు. విశ్వవిద్యాలయంలో విద్యార్థి యూనియన్ అధ్యక్షుడైనాడు. ఈయనే తొలి ఆంధ్రదేశ యూనియన్ అధ్యక్షుడు.

విద్యార్థి దశ నుండి సమానత్వం పై దృష్టి సారించాడు. లయోలా కాలేజి యాజమాన్యము, నాగిరెడ్డి, జవహర్‌లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుడు, తదువరి రామస్వామి ముదలియారకు సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రచారానికెళ్ళినందుకు, వ్యాస రచన పోటీల్లో మహమ్మద్ బీన్ తుగ్లక్ ను ప్రశంసించినందుకు చాలసార్లు జరిమానా విధించింది.

విశ్వవిద్యాలయంలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై కమ్యూనిస్టు అయి బలగాన్ని కూడగట్టాడు. భారతదేశంలో మార్క్సిజాన్ని అమలు చేయవచ్చని నమ్మాడు. విశ్వవిద్యాలయ ఉపకన్నవతిని నిలదీశాడు. మహాత్మాగాంధీకి అది తెలిసి క్షమాపణ చెప్పమని నాగిరెడ్డికి లేఖ రాశాడు. నాగిరెడ్డి ఒప్పుకోలేదు. తిరస్కరించాడు.

చంద్ర పుల్లారెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి కూడ అక్కడే కమ్యూనిస్టులైనారు. నాగిరెడ్డి 1939లో బెనారెలో కమ్యూనిస్టు పార్టీ కార్డు హోల్డర్ అయినాడు. నాగిరెడ్డికి 20-10-1943న వివాహం జరిగింది.

తెలంగాణా రైతుల పోరాటానికి మద్దతు ప్రకటించి రాయలసీమలో ఉద్యమ నిర్మాణ బాధ్యతలు స్వీకరించి భూస్వాముల పై పోరాటం చేశాడు. భూ వంపిణీ ఆయన ధ్యేయం.

తన తండ్రిపై కూడ ఉద్యమించాడు. కుటుంబంలో తన భాగానికి వచ్చిన భూమిని పేదలకు వంచాడు. ఇంతటి ప్రజాస్వామిక విప్లవమార్గం అవలంభించాడు. 1940లో కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక ఏడాది జైలు శిక్ష అనుభవించాడు.

చురుకైన జీవితం అనుభవిస్తూ జాతీయస్థాయి నాయకత్వ స్థాయికి ఎదిగాడు. పార్టీ వర్గాలలో ఆయన టి.ఎన్.గా సుపరిచితుడు.ఆయన జీవితంలో జైలు జీవితం, అజ్ఞాతవానం, శాసనసభ్యత్వం, లోకసభ్యత్వం, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకత్వం, రాష్ట్రంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ లాంటివి కొన్ని భాగాలు.

1952 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా బావ నీలం సంజీవరెడ్డి పై పోటిచేసి, జైలులో ఉండి కూడ గెలిచి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికై శాసనసభలో ప్రతిపక్ష నాయకుడై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అయి ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించాడు.

1957 పార్లమెంటు ఎన్నికలలో అనంతపురం లోకసభ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచాడు. పైడి లక్ష్మయ్య ఓడిపోయాడు. 1962లో పుల్లూరు నుండి, 1967లో అనంతపురం నుండి ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనాడు.

కేవలం ఎన్నికల ద్వారా, శాసనసభల ద్వారా విముక్తి సాధ్యం కాదని 1969లో శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చాడు. అప్పటికే కమ్యూనిస్టులలో భావ సారూప్యత తొలగి సి.పి.ఐ.గా కొందరు, సి.పి.ఐ.(యమ్)గా కొందరు చీలిపోయినప్పుడు నాగిరెడ్డి సి.పి. ఐయమ్)లో ఉన్నాడు. కాని కాలక్రమేణా సి.పి.ఐ.(యమ్) కూడ తన వేగాన్ని అందుకోలేక పోయింది.

సి.పి.ఐ.(యమ్) నుంచి విడిపోయి ఆంధ్రప్రదేశ్ విప్లవకారుల సమన్వయ కమిటీని స్థాపించాడు. అపుడే నక్సలైటు ఉద్యమం, శ్రీకాకుళ సాయుధ తిరుగుబాటు వచ్చాయి. విప్లవోద్యమ నిర్మాణానికి అంకితమైనాడు. దేశం తాకట్టులో విలవిలలాడుతుందని భావించి దానిపై విప్లవోద్యమాలలో వున్నాడు.

"తాకట్టులో భారతదేశం" గ్రంథం రాశాడు. ఫలితంగా ప్రభుత్వం కేసుపెట్టి జైలుకంపింది. సెషన్సు కోర్టులో కూడ తాను నమ్మిన తాకట్టులో భారతదేశం పరిస్థితినే విన్నవించాడు. స్వేచ్ఛకి, నిజాయితీకి, విప్లవానికి నాగిరెడ్డి పర్యాయపదమై పోయాడు. ఇంతలో ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితిని విధించింది. అజ్ఞాతంలోకి వెళ్ళాడు. హైద్రాబాదు కుట్ర కేసు, పార్వతీపురం కుట్రకేసు నాగిరెడ్డిపై వచ్చాయి.

తన జీవితమంతా ప్రభుత్వాలతో, పోలీసులతో పోరాటాలతోనే పోయింది. ప్రజాసేవకే అంకితమయాడు. ఆదిలో బ్రిటీషు వలసవాదం – సామ్రాజ్యవాదానిని వ్యతిరేకించాడు. భూస్వాముల పై ప్రత్యక్ష పరోక్ష యుద్ధం చేశాడు. శాసనసభ్యుడుగా, పార్లమెంటు సభ్యుడుగా ప్రభుత్వంపై పోరాటం చేశాడు. తండ్రిని కూడ ఉపేక్షించలేదు.

1940లోనే రెండవ ప్రపంచయుద్ధంలో మనదేశం పాత్రకు వ్యతిరేకంగా "యుద్ధం – దాని ఆర్థిక ప్రభావం" పుస్తకం వ్రాసినందుకు అరెస్టు కాబడి జైల కెళ్ళి 1 సంవత్సరం శిక్ష అనుభవించాడు. తిరుచిరాపల్లె జైలు నండి విడుదలై జైలు వెలుపలి వాకిట్లోకి రాగానే భారత రక్షణ చట్టం క్రింద డిటెన్యూగా అరెస్టు చేసి తీసుకెళ్ళారు పోలీసువారు.

విడుదలైనాక 1946లో "ప్రకాశం ఆర్డినెన్సు

ఇలా ఎలక్షన్స్ ద్వారా యూత్ కాంగ్రెస్ కి ఎంపిక చేయడం కొంత కష్టం అంటూ వివరిస్తూ ఉదాహరణకి ఒక పదవికి 5గురు పోటీ చేస్తే ఒక్కడే గెలుస్తాడు మిగతా నలుగురు గెలిచినవాడి కింద పనిచేయాలి వాడు నేను నీతో సమానంగా పోటీ చేసిన వాడిని అని ఒక భావనతో అతడు సరిగా గెలిచినా వాడితో పని చేయలేడు అప్పుడు పార్టీకి నష్టం జరుగుతది అని అదే విషయం రాహుల్ గాంధీ గారికి నేరుగా వివరించడం రాహుల్ గాంధీ గారు తర్వాత ఆలోచిందా అంటున్న క్రమములో కొంతమంది కిరణ్ రెడ్డి గారికి వ్యతిరేకంగా కిరణ్ గారి ఆలోచనని వక్రీకరించి రాహుల్ గారికి చెప్పడం అలా కొంత పార్టీకి దూరం జరగడం తనకున్న పదవి పోవడం జరిగింది అతర్వాత యూత్ కాంగ్రెస్ నుండి వెళ్లిపోవడం జరిగింది.

మళ్ళీ 2016 లో అంతకుముందు ఉన్న తనతో పనిచేసిన సహచర నాయకులు ఇప్పుడు మంచి స్థాయిలో ఉంటూ రాహుల్ గాంధీ గారికి చామల కిరణ్ కుమార్ రెడ్డి గురించి చెప్పడం రాహుల్ గాంధీ గారు కూడా వెంటనే స్పందించి అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఫోన్ చేసి వెంటనే చామల కిరణ్ కుమార్ గారిని పార్టీకోసం మళ్ళీ పని చేయమని చెప్పడం జరిగింది.

నాయకులు ఇప్పుడు మంచి స్థాయిలో ఉంటూ రాహుల్ గాంధీ గారికి చామల కిరణ్ కుమార్ రెడ్డి గురించి చెప్పడం రాహుల్ గాంధీ గారు కూడా వెంటనే స్పందించి అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్ కుమాం

# వియత్నాం ఓపెన్ సూపర్



**బ్యాడ్మింటన్ టోర్నీలో సిక్కి రెడ్డి రోహన్ కపూర్ (భారత్) జోడీ జోరు కొనసాగుతోంది. గతవారం ఛత్తీస్‌గఢ్ ఇంటర్నేషనల్ చాలెంజ్ టోర్నీలో టైటిల్ నెగ్గిన సిక్కి రోహన్ ద్వయం వియత్నాం ఓపెన్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది.**

**శుక్రవారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో తెలంగాణ అమ్మాయి సిక్కి రెడ్డి, ఢిల్లీ ప్లేయర్ రోహన్ కపూర్ 21--19, 21--17తో మూడో సీడ్ చాన్ పెంగ్ సూన్ చెయ యీ సీ (మలేసియా) జోడీపై సంచలన విజయం సాధించారు.**

**34 ఏళ్ల చాన్ పెంగ్ సూన్ 2016 రియో ఒలింపిక్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకం సాధించడం విశేషం. నేడు జరిగే సెమీఫైనల్లో టాప్ సీడ్ రెహన్ నౌఫల్ లీసా కుసుమవతి (ఇండోనేసియా) జోడీతో సిక్కి రెడ్డి రోహన్ తలపడతారు.**

**34 ఏళ్ల చాన్ పెంగ్ సూన్ 2016 రియో ఒలింపిక్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకం సాధించడం విశేషం.**

# భాషాకోవిధుడు డా॥ సుందరరాంరెడ్డి

సుందరరెడ్డి గారు నెల్లూరుజిల్లా బత్తులవల్లి గ్రామంలో గుండ్ర చెంచరెడ్డి, రంగమ్మ గార్లకు జన్మించాడు. ఆయన విద్యాభ్యాసం తన మేనమామచువులకం రాచక్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో చీరాలలో సాగింది.

1934లో హిందీ సాహిత్యరత్న అభ్యసించుటకు అలహాబాద్ హిందీవరకు వెళ్ళాడు. అక్కడ లాలదూర్ శాస్త్రి, వురుషోత్తమదాన్ టాండన్లు ఆయనకు అధ్యావకులు.

సహాయ నిరాకరణోద్యమంలో అలహాబాద్ హిందీ విద్యాపీర్ మూతవడగా లాల్బహదూర్ శాస్త్రి నిఫారనుతో సుందరరెడ్డి కాశీ విద్యాపీలో - శాస్త్రి వట్టా కోనం ప్రవేశించాడు. తరువాత అదికూడ మూతబడగా ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ చదివాడు.

1941 ఆగములో మేనమామ కుమార్తె వజ్రమ్మతో వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలిగారు. 28-10-1942 తేదీన డా? కట్టమంచి రామలింగారెడ్డి గారు సుందరరెడ్డిని ఆంధ్రా యూనివర్శిటీలో హిందీ ట్యూటరుగా నియమించాడు.

1944లో హిందీ వందిత నిగా పదోన్నతి పొందాడు. 1965 వరకు ఆంధ్రా యూనివర్శిటీలో సంస్కృతి శాఖ, హిందీశాఖల కొరకు ప్రయత్నాలు చేశాడు. 1965లో హిందీశాఖ ప్రారంభమైంది. తన చొరవతో నందరరెడ్డి హిందీశాఖకు సొంతభవనం ఏర్పాటు చేయించాడు. తరువాత సుందరరెడ్డి ఆంధ్రా యూని వర్శిటీలో హిందీశాఖ ఉపన్యాసకులుగా, రీడరుగా, ఆ శాఖకు ప్రప్రథము ఆచార్యునిగా పదోన్నతులు పొందాడు.

ఆయన నిర్దేశకత్వంలో సుమారు 50 మంది వరి శోధకులు హిందీలో డాక్టరేట్లు, యం.ఫిల్. పట్టాలు పొందారు. ఆయన సాహిత్యంపై కూడ వరి శోధనలు జరిగి డాక్టరేట్ పట్టాలు కొందరు పొందారు. ఆయన దాదావు 12 ప్రముఖ గ్రంథాలు రాశారు.

ప్రొ. సుందరరెడ్డి హిందీ భాషలో అనేక గ్రంథాలు రాశాడు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కూడ వలుగ్రంథాలు రాశాడు. ఆయనపై గ్రంథాలు వెలువడ్డాయి.

సుందరరెడ్డి చేసిన హిందీ భాషా సేవలను కొనియాడుతూ వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలు వలు బిరుదులు, పురస్కారాలను ఇచ్చాయి. 1966లో హిందీ ప్రచార్ నభ

హైదరాబాదు శాఖవారు "సాహిత్యాచార్య (డి.లిట్.) బిరుదు ప్రదానం చేశారు. 1974లో కాశీలోని రామచరితమానస్ వారు తామ్ర పత్రాన్నిచ్చి గౌరవించారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ మద్రాస్ సంస్థ తరవున జరిగిన స్వర్ణోత్సవ సభలో భారత ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా "సర్వశ్రేష్ఠ రచనాకా

పురస్కారాన్నందుకున్నారు. ఆయన రచించిన "బోద్ ఔర్ బోథ్ కు 1976లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారమిచ్చి గౌరవించింది.

1984లో ప్రయాగలోని హిందీ సాహిత్య సమ్మేళన్ సంస "సాహిత్య వాచస్పతి" బిరుదునిచ్చి సన్మానించింది.

1988లో బీహార్ ప్రభుత్వం "అహిందీ భాషీ హిందీ సేవీ సమ్మాన్" బిరుదు నిచ్చింది. 1990లో ఆంధ్ర విశ్వవిద్యాలయం డి.లిట్. నిచ్చి గౌరవించింది. 1993లో ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ అధ్యక్షుడైనాడు.

1996లో ఆగ్రాలోని కేంద్రీయ హిందీ సంస్థాన్ వారు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా "సుబ్రహ్మణ్య భారతి" పురస్కారం అందించారు.

1997లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం "సౌహార్ద్ పురస్కారమిచ్చి సత్కరించింది. సుందరరెడ్డి దేశంలోని పలు విశ్వవిద్యాలయాలలో దాదాపు 200కు పైగా పరిశోధనా పలు సవచ్చించారు.

సుందరరెడ్డి చేస్తున్న హిందీ భాషా సేవను గుర్తించి భారత ప్రభుత్వం ఈయనను వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలలో హిందీ సలహా మండలి సభ్యునిగా నియమించింది.

కేంద్ర సలహా ముందళ్ళ సభ్యునిగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, తంతి, తపాలా మంత్రిత్వశాఖ మరితర శాఖలు నియమించుకున్నాయి.

1976లో మారిషస్లో జరిగిన ప్రపంచ హిందీ మహాసభలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించారు.

ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ అధ్యక్షునిగా, ఉత్తర దక్షిణ భారతదేశంలోని విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు రీడర్ల నియామకాల ఎంపిక సమితి సభ్యునిగా, విశాఖ హిందీ పరిషత్ గౌరవ అధ్యక్షునిగా మరితర హిందీ సంబంధిత, పుస్తక, రచన, ప్రచురణ కమిటీలలో సుందరరెడ్డి సేవ నిరుపమానమైనది.

సుమారు 40 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలో కొనసాగి, అపార అనుభవాన్ని గడించి, వేలాదిమంది విద్యార్థులను, పరిశోధకులను, అధ్యాపకులుగా, సాహిత్యవేత్తలుగా తీర్చిదిద్ది నటువంటి ప్రొ, సుందరరెడ్డి 1979 ఏప్రిల్ నెలలో పదవీ విరమణ చేశాడు.

పదవీ విరమణానంతరం న్యూఢిల్లీలోని యు.జి.వి. ఈయనను ఎమిటస్ ప్రొఫెసర్గా నియమించింది.

30-3-2005న స్వర్గస్తులైన ఆచార్య సుందరరెడ్డి జీవితం నేటి తరం అధ్యాపకులకు ఆదర్శం. ఆయన వ్యక్తిత్వం మరియు రచనలు అనుసరణీయం. దక్షిణ భారత హిందీ సేవకులలో సుందరరెడ్డి సుస్థిరస్థానాన్ని సంపాదించాడు.

పట్టుదల, కార్యదక్షత, అంకితభావం పుష్కలంగా గల సందరరెడ్డి నేడు మన మధ్య లేకపోయినప్పటికి ఆయన రచనలు మరియు హిందీ భాషాభివృద్ధికి దేశమంతటా వివిధ హిందీ భాషేతర రాష్ట్రాలలో ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ❊

# ఏ చీకట్లకీ ఈ ప్రస్థానం...?

కలలో కనిపించిన లంకె బిందెలకోసం తెల్లారి ఊరంతా వెతికే తెలివిమంతులకు దేశంలో లోటులేదు. అజ్ఞానం, అయోమయం, అనుమానాలూ భయాలతో- 'భవిష్యత్తు'కు మంచిదని ఎవరేది చెబితే అది గుడ్డిగా చేసేవారి సంఖ్య సైతం తక్కువేమీ కాదు.

కలలో కనిపించిన లంకె బిందెలకోసం తెల్లారి ఊరంతా వెతికే తెలివిమంతులకు దేశంలో లోటులేదు. అజ్ఞానం, అయోమయం, అనుమానాలూ భయాలతో- 'భవిష్యత్తు'కు మంచిదని ఎవరేది చెబితే అది గుడ్డిగా చేసేవారి సంఖ్య సైతం తక్కువేమీ కాదు.

మానవాతీత శక్తులపై నమ్మకాలతో విలువైన సమయం, డబ్బు, కుటుంబ బంధాలు, ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోయే అటువంటి వ్యక్తుల్లో శాస్త్రీయ స్ఫూర్తిని పెంచాల్సింది సర్కారీ యంత్రాంగమే. మరి చదవేస్తే ఉన్న మతి పోయినట్లు అధికారగణం బుద్ధి కూడా ఆ బురదలోనే మునిగితేలుతుంటే సమాజం గతేమవుతుంది?

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ కారాగారం బాధ్యుల అతితెలివిని గమనిస్తే- అదే ప్రశ్న ఉదయిస్తోంది.

'మీ దగ్గర కొన్ని గంటల పాటు ఖైదీలుగా గడిపి వెళ్తాం' అంటూ ఈమధ్య హల్ద్వానీ జైలుకు జనం తెగ వస్తున్నారట.

ఉన్నతాధికారులతో సిఫార్సు చేయించుకుని మరీ వాళ్లు కారాగారానికి విచ్చేస్తున్నారట. ఎందుకో ఏమిటోనని సిబ్బంది ఆరాతీస్తే- 'మీ జాతకంలో జైలుయోగం ఉ



ంది...

కొద్దిసేపు కారాగారంలో ఉండి రండి... ఆ దోషం పోతుంది' అని స్థానిక జ్యోతిష్కులు సెలవిస్తున్నారట. పాపం... తు.చ.తప్పకుండా వీళ్లు ఆచరిస్తున్నారు! ఆయా వ్యక్తులకు ధైర్యం చెప్పి సరైన మార్గంలో పెట్టాల్సిన అధికారులేమో ఆ పని మానేసి, తమ జైలులోని పాడుపడ్డ ఒక భాగానికి అత్యవసరంగా మరమ్మతులు చేయిస్తున్నారు.

ఎందుకో తెలుసా... జ్యోతిష్కుల సలహాల ప్రకారమో లేదా 'జైలు అనుభవం' కోసమో తమ దగ్గరికి వచ్చేవారి నుంచి అయిదు వందల రూపాయల వంతున వసూలుచేసి, ఒక రాత్రి అక్కడ వాళ్లకు విడిది కల్పిస్తారట మహానుభావులు! కారాగారాలన్నీ విచారణ ఖైదీలతో కిక్కిరి పోతున్నాయి మహాప్రభూ... లోపల మూలుగుతున్న బక్కప్రాణులకు గాలి కూడా ఆడటం లేదంటే పట్టించుకునే నాథుడు లేడు. కానీ, తగుదునమ్మా అంటూ జైలు గదులను అద్దెకిస్తామంటున్న పెద్దమనుషులను ఏమనాలి? విశ్వాసం వేరు... మౌఢ్యం వేరు.

ఆ విషయం చెప్పకుండా జనంలోని ఛాందస ఆలోచనలను మరింతగా ఎగదోస్తూ, తమ ఓట్ల రాజకీయాలకు వాటినే పునాదులుగా చేసుకుంటున్న నేతాశ్రీలకు నేడు కొరతేమీ లేదు కదా! అధికార యంత్రాంగమూ ప్రజల అజ్ఞానంతో వ్యాపారం చేస్తే- దానికి మించిన దగుల్బాజీతనం మరొకటి ఉంటుందా?

'మీ మూఢనమ్మకాలను ముందు వదిలించుకోండి... ధైర్యంగా ఉండండి... సత్యాన్ని తెలుసుకోండి, దాన్నే ఆచరించండి' అని వివేకానందుడు ప్రబోధించారు.

శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా వాదాన్ని, తెలుసుకోవాలనే తపనను పెంచుకుంటూబీ సంస్కరణాసక్తితో మెలగడం భారతీయుల ప్రాథమిక విధిగా రాజ్యాంగం నిర్దేశించింది.

కానీ, ఏం లాభం? వాస్తవాలను కప్పెడుతూ లేనిపోని భ్రమలను సృష్టించడం, ప్రజలను వాటిలో ముంచి తమ పబ్బం గడుపుకోవడం కొందరికి అనాదిగా అలవాటైపోయింది. స్మార్ట్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల ఉద్ధృతితో అటువంటి వారి తలతిక్క 'తరుణోపాయాల'కు ఇప్పుడు అడ్డూఅదుపూ ఉండటం లేదు.

'ఏడు యాలకులను పసుపు గుడ్డలో చుట్టి, దిండు కింద పెట్టి పడుకోండి... మీ అప్పులన్నీ తీరిపోతాయి' అని యూట్యూబ్‌లో ఒకరు ప్రవచిస్తారు! ఆ మాత్రం యాలకులకు కరవొచ్చే కాబోలు- బ్యాంకుల పుట్టిముంచి మరీ విజయ్ మాల్యా, నీరవ్ మోదీ లాంటి వాళ్లు దేశం దాటి

పారిపోయారు!

'రాత్రి పూట రాళ్ల ఉప్పును ఎడమ చేతిలో పట్టుకుని అయిదు నిమిషాలు నిలుచోండి... తెల్లారే సరికి శ్రీమంతులైపోతారు' అని ఇంకొకరు సలహా దయచేస్తారు! ఉత్తి ఉప్పులోంచి కాసులు రాలితే–ఇక ఉద్యోగాలెందుకు, వ్యాపారా లెందుకు? అన్నీ మానేసి అందరూ అర్ధరాత్రి పూట లవణధారులైతే సరిపోతుంది కదా? ప్రభుత్వాధినేతలూ అదే పని చేస్తే– ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి తదితరాల దగ్గర చెయ్యిచాచే తిప్పలూ తప్పుతాయి.

జిల్లేడు చెట్టుకు బల్లితోకను కడితే ఎంతటి లాభం కలుగుతుంది, కలలో కుక్క కనిపిస్తే ఏమవుతుంది... ఇవిగో ఇలాంటివి ప్రబోధించే బోలెడు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. వాటికి వీక్షణలూ భారీగానే ఉంటున్నాయి. మేకలు మడకలు దున్నుతాయి... ఎద్దులను వెళ్లగొట్టండని ప్రచారం చేసే స్వయంప్రకటిత మేధావులు పోనుపోను ఎక్కువ అవుతున్నారు.

మాంసాహారం తినేవాళ్లు మనుషులు కారనే పిదపబుద్ధుల పెద్దమనుషులూ పోగుపడ్డారు. వాళ్ల చచ్చుపుచ్చు మాటలకు తలాడించే మనుషులూ పెరుగుతున్న కొద్దీ– దేశం మూఢాంధకార మధ్యయుగాల్లోకి మరలిపోతోంది.

తమ మీద తమకు నమ్మకం లేక అదృష్టం మీద ఆధారపడే వాళ్లు జీవితంలో ఎదగలేరు. ప్రశ్నించడం, సమాధానాల అన్వేషణలో భాగంగా సరికొత్త జ్ఞానాన్ని అలవరచుకోవడం, అసంబద్ధ అంశాలను విడిచిపెట్టడం, పిల్లలకూ అవే విలువలను నేర్పడం– ఇదీ బతుకులను బాగుచేసుకునే మార్గం.

దానివైపు కన్నెత్తి చూడకుండా, 5జీ రోజుల్లోనూ పైత్యకారుల పిచ్చి సలహాలకు పక్కతాళం వేస్తే ఏమొస్తుంది... మిగిలిన దేశాల ముందు నవ్వులపాలు కావడం తప్ప!

ప్రకృతి వింతలకు పరలోకాల్లో కారణాలు వెతకడం– ఆదిమ మానవుల అమాయకత్వం. ఆ యుగాలను దాటి వచ్చిన మానవజాతి నేడు కడలి లోతుల్లోకి తొంగిచూస్తోంది. ఖగోళ రహస్యాల ఛేదనలోనూ మున్ముందుకు దూసుకుపోతోంది. కానీ, 'విశ్వగురువు'గా నిలవాలని తపిస్తున్న భారతదేశంలో ఏం జరుగుతోంది?

చేతబడి, బాణామతి, చిల్లంగుల పేరిట నోరూవాయి లేని వారిని నిలువునా తగలబెడుతున్నారు. మంత్రాలకు చింతకాయలు రాలవని మరచిపోయి, క్షుద్రవిద్యలతో తమకు అపకారం తలపెట్టారంటూ మనుషులను దారుణంగా కొట్టి చంపుతున్నారు. 2001–

2014 నడుమ దేశవ్యాప్తంగా 2290 జీవితాలు అలా బలైపోయాయి.

జాతీయ నేరగణాంక సంస్థ లెక్కల ప్రకారం 2017-2021 మధ్యకాలంలో 394 నిండు ప్రాణాలను మూఢనమ్మకాలు పొట్టనపెట్టుకున్నాయి. ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, బిహార్ తదితరాలతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇటువంటి హత్యలు చోటుచేసుకుంటున్నాయి.

చేతబడి చేసిందని కన్నతల్లిని చంపే కొడుకు, అదృష్టం కలిసి వస్తుందని కడుపున పుట్టిన బిడ్డలను ఘోరంగా హతమార్చే తల్లిదండ్రులు, మోక్షం వస్తుందని ఆత్మహత్యలకు ఒడిగట్టే మనుషుల కథనాలు, ఉన్నత విద్యావంతుల్లోనూ పొంగిపొర్లుతున్న అంధ విశ్వాసాలు... రోజురోజుకు మన సమాజం ఎంత వెనక్కి నడుస్తోందో చాటి చెబుతున్నాయి. మనుషుల మెదళ్లలో పేరుకుంటున్న చెత్తను వదిలించడం.

కలకత్తా హైకోర్టు గతంలో వ్యాఖ్యానించినట్లు, చట్టాలూ శిక్షలతోనే సాధ్యపడదు. హేతుబద్ధమైన విద్య, విజ్ఞానశాస్త్ర వెలుగుల పరివ్యాప్తితోనే ఆ చీకట్లు చెదిరిపోతాయి. దేశం భవిత కోసమైనా ప్రభుత్వాలు అందుకు నడుంకడతాయా? ❉

రెడ్డి జాగృతి మాసన పత్రిక మన రెడ్డి జాగృతి.

## చందాదారులుగా చేరండి

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారథి...

లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పత్రిక మన రెడ్డి జాగృతి.

మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/-

3 సంవత్సరాలు - రూ. 1000/-

మరింత సమాచారం కోసం సంప్రదించండి.

ఫోన్ : 9533099999

వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

**REDDY JAGRUTHI SEVA SANGAM**

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు.

మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు.

# సాహిత్య పరిశోధకుడు, విమర్శకుడు - బంగోరె

బంగోరె అనే పేరుతో ప్రసిద్ధుడైన బండి గోపాలరెడ్డి (1938-1982) పత్రికా రచయిత, గొప్ప సాహిత్య పరిశోధకుడు, విమర్శకుడు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సాధారణమైన రైతు కుటుంబంలో జన్మించిన బంగోరె ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యం.కాం ఆనర్స్ వరకూ చదువుకున్నా ఆసక్తి, కృషి మాత్రం సాహిత్యం, పరిశోధన రంగాల్లోనే సాగింది. కొద్దికాలం పాటు సహకార బ్యాంకులో పనిచేసినా ప్రధానంగా పాత్రికేయునిగా, పరిశోధకునిగా జీవించాడు.



నెల్లూరు స్థానిక చరిత్రతో ప్రారంభమైన కృషి విస్తరిస్తూ వేమన, సి.పి.బ్రౌన్, గురజాడ వంటి పలువురి సాహిత్యం, జీవితాలపై లోతైన పరిశోధనలతో తెలుగు సాహిత్య పరిశోధన రంగంలో సంచలనం సృష్టించాడు.

ఆ క్రమంలో బ్రౌన్ సాహిత్య కృషిపైన, వేమనపై, వేమన గురించి 20వ శతాబ్ది తొలినాళ్ళలో సాహిత్య కృషికి ప్రోత్సహించిన సి.ఆర్.రెడ్డి, సాగించిన రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ వంటివారి గురించి, గురజాడ జీవితం, సాహిత్యాల గురించి, వీరేశలింగం గురించి, అజ్ఞాత చరిత్రకారులు, జర్నలిస్టుల గురించి - ఇలా ఎన్నెన్నో అంశాల గురించి పరిశోధనలు, ప్రచురణలు చేశారు.

గురజాడ అప్పారావు కన్యాశుల్కం మొదటి కూర్పు, బ్రౌన్ ప్రచురించిన తాతాచార్ల కథలు, సి.ఆర్.రెడ్డి ప్రసంగాలు, వ్యాసాలు, డాక్టర్ జె.మంగమ్మ బుక్ ప్రింటింగ్ ఇన్ ఇండియా వంటివెన్నో వెలికితీసి, పరిష్కరించి, నోట్స్ రాసి పలు పీఠికలతో ప్రచురించాడు.

స్వయంగా సి.పి.బ్రౌన్ జర్నలిజం చరిత్ర, సి.పి.బ్రౌన్ సాహిత్య స్వీయచరిత్ర, బ్రౌన్ జాబుల్లో స్థానిక చరిత్ర శకలాలు, ఉన్నవ మాలపల్లి నవలపై ప్రభుత్వ నిషేధాలు వంటి పలు అంశాలపై గ్రంథాలు రాశారు. బంగోరె పరిశోధనల్లో వెలికివచ్చిన అంశాల్లో గురజాడ అప్పారావు జన్మదినం, బ్రిటీష్ ప్రభుత్వంపై తిరగబడ్డ నెల్లూరు అజ్ఞాత స్వాతంత్ర్య యోధుడు వంటివి ఉన్నాయి.

బంగోరెకు ఎంతో ప్రియమయిన విషయం పుస్తకాల సేకరణ, పుస్తకపఠనం. మేధావులతో, రచయితలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం అతని హాబీలు.

జమీన్ రైతు పత్రిక సహాయ సంపాదకునిగా 1964 నుంచి 1971 వరకు, ఆపైన ఏడాది పాటు మద్రాసు (నేటి చెన్నై)లో అమెరికన్ రిపోర్టరులో పాత్రికేయునిగా, 1975 నుంచి 1979 వరకూ తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో సి.పి.బ్రౌన్ ప్రాజెక్టు రీసెర్చి అధికారిగా, 1980 నుంచి ఏడాది పాటు ప్రభుత్వం వేమనపై ఏర్పరిచన పరిశోధన ప్రాజెక్టులో, ఆపైన 1982 వరకూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కట్టమంచి రామలింగారెడ్డి గురించి ఏర్పరిచిన ప్రాజెక్టులో పనిచేశాడు.

1975 - 1982 మధ్యకాలంలో పలు అకడమిక్ రీసెర్చి ప్రాజెక్టుల్లో పనిచేస్తూ, తన పరిశోధన

సంతృప్తికరంగా ముగియకుండానే వాటి కాలం చెల్లిపోతూ, అస్థిరమైన పరిస్థితుల్లో జీవించడం, పరిశోధన ప్రాజెక్టుల్లో పరిస్థితులు వంటికారణాలతో జీవితేచ్ఛ కోల్పోయాడు.

ఎవరికీ చెప్పకుండా నెల్లూరు విడిచిపెట్టి ఢిల్లీ, హరిద్వార్, హృషీకేశ్ వంటి ప్రాంతాలు తిరిగి, అశాంతితో 1982 అక్టోబర్ 31న 44 సంవత్సరాల ప్రాయంలో భాక్రానంగల్ ప్రాజెక్టుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

బంగోరె చేసిన పరిశోధన కృషి ఎంతో ఉన్నా రాసుకున్న నోట్సులోంచి విస్తరించి చేయాల్సిన పరిశోధనలు, పరిష్కరించి చేయాల్సిన ప్రచురణలు మరణానంతరం మిగిలిపోయే ఉన్నాయి.

సి.పి.బ్రౌన్ ప్రాజెక్టు అధికారిగా బండి గోపాలరెడ్డి 1975 లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో తెలుగుశాఖలో రీసెర్చ్ ఆఫీసర్ గా నియమించబడ్డాడు.

ఈ కృషిలో భాగంగానే "బ్రౌన్ జాబులు, ఆధునికాంధ్ర సాహిత్య శకలాలు " పుస్తకం వెలుగు చూచింది(1977 ఫిబ్రవరి). దీనికి ప్రొఫెసర్ జి.యన్. రెడ్డి ప్రధాన సంపాదకుడుగా, బంగోరె సంపాదకుడుగా వ్యవహరించారు వీరిద్దరు కలిసి ను యస్.వి. విశ్వవిద్యాలయం పక్షాన 1978లో తెచ్చారు. 1977లో ఈ ప్రాజెక్ట్ లో భాగంగానే 'ఆంధ్ర గీర్వాణ ఛందము"ను వెలువరించాడు.

ఈ పరిశోధన లోంచే "బ్రౌన్ జాబుల్లో స్థానిక చరిత్ర శకలాలు: కడప జాబుల సంకలనం" కూడా తయారుచేసి, అచ్చువేసాడు. మద్రాసు ఆర్కైవ్స్ లో పరిశోధించి, "మాలపల్లి నవలపై ప్రభుత్వనిషేధాలు" పుస్తకం తెచ్చాడు(1979). ఇది తన సొంత ప్రచురణ. ఈ ప్రాజెక్ట్ కాల పరిమితి ముగియడంతో నెల్లూరు వచ్చేసాడు.

వేమన, సి.ఆర్.రెడ్డి పరిశోధన ప్రాజెక్టులు (1980-1982) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తనకోసం వేమన ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి, హైదరాబాద్ పిలిపించింది. 1980 లో ఈ కొత్త ఉద్యోగంలో చేరాడు. అప్పటికే బంగోరెలో చాలా అసంతృప్తి, తలపెట్టిన పరిశోధనలు అర్థాంతరంగా ముగిసిపోవడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, కుటుంబానికి దూరంగా ఉండడం వంటి అనేక అంశాలు అతనిమీద ప్రభావం చూపి ఉండవచ్చు.

ప్రభుత్వశాఖల్లో ఉండే పరాధీనత, బాసిజం ఏవీ అతని ప్రవృత్తికి సరిపడేవి కావు. ఏమయినా తనకున్న పరిమిత అవకాశాల్లో వేమన గురించిన సమస్త విషయాలను సేకరించి ఒక సమగ్ర భండాగారాన్ని భవిష్యత్ పరిశోధకులకోసం ఎర్పాటు చెయ్యాలని పూనుకొన్నాడు.

సుడిగాలి పర్యటనలు చేసి బోలెడంత భోగట్టా రాశి పోసాడు. కోర్ట్ స్టే లతో 1981లో ఆ పదవిలో కొన్నాళ్ళు సాగినా , ప్రాజెక్ట్ ముగిసిపోయింది.

ఈ నిస్సహాయ పరిస్తితుల్లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో కట్టమంచి రామలింగారెడ్డి మీద ఒక పరిశోధనకు బంగోరె నియమించబడ్డాడు. 1982 అక్టోబర్ లో ఆ ఉద్యోగము ముగిసింది.

నెల్లూరు విడిచి వెళ్ళడం, మరణం : అలసిపోయి, నిరాశతో నెల్లూరు చేరాడు. అతనిలో ఘనీభవించిన అసంతృప్తి, జీవితేచ్ఛ కోల్పోవడం వంటి వైక్లబ్యాలను సన్నిహిత మిత్రులు కూడా గమనించలేదు. ఎవ్వరికీ చెప్పకుండా నెల్లూరు విడిచి, ఢిల్లీ, హరిద్వార్, హ్రిషికేశ్ తదితర ప్రదేశాలు ఒక గమ్యంలేకుండా తిరిగి, చివరకు, భాక్రానంగల్ డాం మీదినుంచి దూకి ప్రాణాలు విడిచిపెట్టాడు.

# మనాస్లును అధిరోహించిన అన్వితా రెడ్డి

'మనాస్లు'ను అధిరోహించిన అన్వితారెడ్డి, దేశంలోనే మొదటి మహిళగా రికార్డు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన పడమటి అన్వితారెడ్డి మరో రికార్డ్ సృష్టించారు. నేపాల్‌లోని ఎత్తయిన మనాస్లు పర్వతాన్ని అధిరోహించారు.

పర్వతారోహణ కోసం ఆగస్టు చివరి వారంలో హైదరాబాద్ నుంచి నేపాల్ బయలుదేరి వెళ్లిన అన్వితారెడ్డి... సెప్టెంబర్ 11న మనాస్లూ బేస్ క్యాంప్ చేరుకున్నారు.

సముద్రమట్టానికి 8,163 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పర్వత పైభాగానికి 28వ తేదీ రాత్రి చేరుకొని భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మనాస్లు పర్వతాన్ని అధిరోహించిన మొదటి భారత మహిళగా అన్వితారెడ్డి చరిత్ర సృష్టించారు. మనాస్లు... ప్రపంచంలోనే ఎనిమిదో ఎత్తయిన పర్వతం కావడం విశేషం. ఇప్పటికే పలు పర్వతాలను అధిరోహించిన అన్వితారెడ్డి.. మేలో ఎవరెస్టును, 2021 జనవరిలో ఆఫ్రికాలోని కిలిమంజారోను, ఫిబ్రవరిలో ఖడే, డిసెంబర్‌లో యూరప్‌లోని ఎల్‌బ్రస్ పర్వతాలను అధిరోహించారు.

భువనగిరిలోని రాక్ క్లైంబింగ్ శిక్షణ పాఠశాల ఆధ్వర్యంలో అన్వితారెడ్డి పర్వతారోహణలో శిక్షణ తీసుకున్నారు. పట్టణంలోని పడమటి మధుసూదన్‌రెడ్డి, చంద్రకళ దంపతుల కుమార్తె అయిన అన్విత..ప్రస్తుతం ఎంబీఏ చదువుతున్నారు.

రాష్ట్రానికి చెందిన అన్వితా రెడ్డి పర్వతారోహణలో సరికొత్త రికార్డు నెలకొల్పారు. ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించారు. గతంలో రష్యా, ఆఫ్రికాలోని పర్వతాలు అధిరోహించిన అన్వితారెడ్డి సముద్ర మట్టానికి 8,848.86 మీటర్ల ఎత్తులోని ఎవరెస్టును బేస్ క్యాంపు నుంచి ఐదు రోజుల్లోనే లక్ష్యాన్ని పూర్తి చేశారు.



# దివి నుండి దిగివచ్చిన గణనాయకుడు

వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి.




1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు.

దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం.

వరల్డ్ ఫేమస్ గణనాథుడిగా ఇక్కడి విగ్రహానికి పేరుంది. ఈసారి గణనాథుడిని శ్రీ పంచముఖ మహా లక్ష్మీగణపతి అవతారంలో దర్శనమివ్వనున్నారు. అది కూడా 50 అడుగుల ఎత్తైన మట్టిగణేషుడిని రూపొందించాలని ఉత్సవ కమిటీ నిర్ణయించింది.

ఖైరతాబాద్ గణేష్ అంటే చెప్పేదేముందీ.. ఆ ఎత్తే వేరు, ఆ బందోబస్తే వేరు. వరల్డ్ ఫేమస్ గణనాథుడిగా ఇక్కడి విగ్రహానికి పేరుంది.



ఈసారి గణనాథుడిని శ్రీ పంచముఖ మహా లక్ష్మీగణపతి అవతారంలో దర్శనమివ్వనున్నారు. కళ్లు చెదిరేలా 50 అడుగుల భారీ విఘ్నేశ్వరుని నమూనా చిత్రాన్ని విడుదల చేసింది ఉత్సవ కమిటీ. ఈ ఏడాది పంచముఖ

మహాలక్ష్మీ గణపతి అవతారంలో విశ్వరూప గణపతిని ప్రతిష్ఠించనున్నారు.

ఐతే ఈ లంబోదరునికి ఓ ప్రత్యేకత ఉంది. ఈసారి గ్రీన్ గణపతిని రూపొందిస్తున్నారు. అంటే తొలిసారిగా మట్టితో భారీ విగ్రహాన్ని తయారుచేస్తున్నారు. గణనాథునికి కుడివైపున షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి.. ఎడమవైపున త్రిశక్తి మహాగాయత్రీ దేవి దర్శనమివ్వనున్నారు.

ఎప్పుడూ ప్రతిష్ఠించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమ కంటే మరింత స్ట్రాంగ్‌గా మహా గణపతిని నిర్మిస్తున్నట్టు తెలిపింది ఉత్సవ కమిటీ. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించండి..

పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ పిలుపునిచ్చారు నిర్వాహకులు. గడిచిన 68 ఏళ్లుగా ఖైరతాబాద్‌లో గణేశ్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మొదట ఒక అంగుళం ఎత్తున్న విగ్రహాన్ని 1954లో ప్రతిష్ట చేశారు.

అలా.. 2014 వరకు ఏటా ఒక అంగుళం పెంచుకుంటూ 60 ఫీట్ల అత్యంత ఎత్తైన గణేశ్ విగ్రహాన్ని నిర్మిస్తూ వచ్చారు. పర్యావరణ వేత్తల సూచనలు, తరలింపులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ఆ తర్వాత ఎత్తు తగ్గిస్తూ వచ్చారు. గత ఏడాది ఉత్సవాల సమయంలో మట్టి విగ్రహాలనే వాడాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఉత్సవ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మరో రెండు నెలల్లో విగ్రహ తయారీ పూర్తవుతుందని.. రెండు రోజుల ముందుగానే స్వామి వారు ఉత్సవాలకు సిద్ధం అవుతారని నిర్వాహకులు చెబుతున్నారు.

సుప్రీం కోర్టు గైడ్లైన్స్, ప్రభుత్వ సూచనలతో మట్టి విగ్రహ తయారీకే మొగ్గు చూపిన ఉత్సవ కమిటీ.. 50 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ఈ నెల 10న కర్రపుజాతో ప్రారంభమైన పనులు నిర్విఘ్నంగా సాగుతున్నాయి. ఈ ఏడాది మహా గణపతి రూపం థీమ్, మట్టి గణపతి నిమజ్జన అంశాలపై ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుని వెల్లడించారు.

## మా ఇంటి మట్టి గణపయ్య



మీ ఇంట్లో ప్రతిష్టించబడిన ఈకో ఫ్రెండ్లీ గణపతి ప్రతిమతో కలిసి సెల్ఫీ / ఫోటోను మా వాట్సాప్ నెంబర్‌కు పంపించండి. మీ ఫోటోలను " రెడ్డి జాగృతి" వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారెస్‌తో చేసిన భగవంతుడు పర్యావరణ కాలుష్యం చేయకుండా... బంకమట్టితో వినాయక ప్రతిమను ప్రతిష్ఠించుందాం.

**మా వాట్సాప్ : 92909 06777**



# కదలివచ్చే మాయమ్మ...మూడుమూర్తుల మూలపుటమ్మ

ఆశ్వయుజ శుక్ల పక్ష పాడ్యమి తిథి నుండి పూర్ణిమ వరకు తొమ్మిది రాత్రులు తొమ్మిది పగళ్ళు అమ్మవారిని పూజించడం ప్రశస్తంగా చెప్పబడింది. దీనినే 'శరన్నవరాత్రులు' లేదా 'దేవి నవరాత్రులు అంటారు.

నవ రాత్రి వాస్తవానికి ఋతువుల సంధికాలం. అందుచేత సృష్టికి కారణమైన మహా మాయ తీవ్రవేగం కలిగి ఉంటుంది. పూజాదుల చేత ఆమెను ఆహ్వానించటం సులభ సాధ్యం.

తొమ్మిది రోజులు నవ దుర్గలను నిష్ఠగా ఉపాసించే ఆరాధకులకు దేవి అనుగ్రహం లభిస్తుంది. నవ రాత్రులలో రాహుకాల వేళ రాహుకాల దీపం వెలిగించాలి. రాహు ప్రతికూల ప్రభావం తగ్గి, దోష నివారణ జరుగుతుంది. దేవి అర్చనలో లలితా సహస్రనామాలు, దుర్గాసప్తశతి పారాయణ చేసే భక్తుల కోరికలు నెరవేరుతాయి.

రోగ పీడలతో బాధపడే వారు, జాతకంలో అపమృత్యు దోషం ఉన్నవారు ఈ తొమ్మిది రోజులు నియమం తప్పకుండా దేవి ఆరాధన చేయడం శుభకరం.

సాధారణంగా విజయదశమి నాడు శ్రవణ నక్షత్రం ఉంటుంది. నక్షత్ర మండలంలో శ్రవణ నక్షత్రం చెవి ఆకారంలో ఉంటుంది. అందుకే ఈ రోజు ఏదైనా కొత్త విద్యలు నేర్చుకోవాలనుకొనేవారు ఈ రోజు ప్రారంభిస్తే విశేషంగా లాభిస్తుంది.

శమీ చెట్టు యొక్క పూజ ఈ రోజు విశేషంగా లాభిస్తుంది. జమ్మి చెట్టును పూజించడం లక్ష్మీప్రదమని పురాణాలు చెబుతున్నాయి. శమీ వృక్షం సువర్ణ వర్షం కురిపిస్తుందని శాస్త్రాల్లో ఉంది. విజయదశమి రోజున పూజలు అందుకొన్న జమ్మి చెట్టు ఆకులను ఇంట్లోని పూజాస్థలంలో, ధన స్థానంలో నగదు పెట్టెల్లో ఉంచుతారు. దీనివల్ల ధనవృద్ధి జరుగుతుంది.

పరమ శివునికి జగన్మాత దుర్గాదేవికి, సిద్ధి ప్రదాత గణపతికి శమీ పత్రి సమర్పించే ఆచారం అనాదిగా వస్తోంది. పూర్వం జమ్మి చెట్టు కాడల రాపిడి ద్వారా సృష్టించిన అగ్నితోనే యజ్ఞ యాగాదుల

క్రతువులు నిర్వహించేవారు.

ఇవాల్టికి దేశంలోని వివిధ ప్రాంతాల్లో శమీ వృక్షంలో అగ్ని ఉంటుందనే విశ్వాసం దృఢపడింది. అగ్ని వీర్యమే సువర్ణం కనుక జమ్మి బంగారం కురిపించే చెట్టుగా పూజార్హత పొందింది. ఈ రోజే శ్రీ రాముడు రావణునిపై విజయం సాధించాడు. విజయదశమి రోజునే శమీ పూజ కుడా నిర్వహిస్తారు.

శ్రీరాముని వనవాస సమయంలో కుటీరం జమ్మి చెట్టు చెక్కతోనే నిర్మించారని చెబుతారు. శమి అంటే పాపాల్ని, శత్రువుల్ని నశింపజేసేది. పంచ పాండవులు అజ్ఞాత వాసానికి వెళ్ళే ముందు తమ ఆయుధాలని శమీ చెట్టుపై పెట్టడం జరిగింది.

సామాన్యులే గాక యోగులు నవరాత్రులలో అమ్మవారిని పూజిస్తారు. ముఖ్యంగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆలయాలలో అమ్మవారికి విశేష అలంకరణలు, బొమ్మల కొలువు పెట్టడం ఒక ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు ఒక్కో రోజు ఒక్కో అలంకారం చేసి, పూజిస్తారు.

అమ్మవారు లోక కళ్యాణం కోసం ఒక్కోరోజు ఒక్కో అవతారం ధరించింది. అందువలన అలా అమ్మవారు అవతరించిన రోజున, ఆ రూపంతో అమ్మవారిని అలంకరించి ఆ నామంతో ఆరాధిస్తూ ఉంటారు.

## విజయదశమి రోజున పుణ్యతిథి

బాబా శరీరాన్ని వదిలే ముందు కొన్ని సూచనలు ఇచ్చారు. బాబా విజయదశమి రోజున మహాసమాధి చెందారు. మహాసమాధికి కొన్ని రోజుల ముందు వజే అనే ఆయన చేత బాబా రామ విజయం అనే గ్రంధాన్ని చదివించుకున్నారు. మొట్టమొదట వజే ఏడు రోజుల్లో పారాయణం పూర్తి చేస్తారు. రెండో సారి రాత్రిపగలు చదివి రెండవ పారాయణం పూర్తి చేస్తారు. మరల బాబా మూడో సారి చదవమంటారు. తాను మూడు రోజులు చదివి అలసిపోతాడు. అప్పుడు బాబా అతనికి సెలవిచ్చి పంపుతారు. ఎవరైనా మరణానికి సిద్ధంగా ఉన్నప్పుడు వారి వారి మత గ్రంధాలు చదవడం ఆనవాయితి. అలానే శుక బ్రహ్మ పరీక్షిత్ మహారాజుకు ఏడు రోజులలో భాగవతం చెప్పి ఆయనను అనుగ్రహించారు. బాబా పరమాత్మ అయినా సంప్రదాయాన్ని అనుసరించి రామవిజయ పారాయణ చేయించారు.

బాబా చివరిక్షణం వరకు భక్తులకు సలహాలు ఇస్తూ ధైర్యం చెప్పారు. రెండు మూడు రోజుల ముందు భిక్షకు వెళ్లడం మానేశారు. కాకాసాహెబు దీక్షిత్ మరియు శ్రీమాన్ బూటీ గారు ద్వారకామాయిలోనే భోజనం చేసేవారు.

అక్టోబర్ 15 1918 రోజున వారిని బాబా వాడాకు వెళ్లి భోజనం చేయమని ఆజ్ఞాపిస్తారు. అక్కడ ఇంకా లక్ష్మీ బాయి, భాగోజి షిండే, భయ్యాజీ, బాలా షిమ్పే మరియు నానాసాహెబ్ నిమోన్కర్ ఉంటారు.

శ్యామా మెట్లమీద కూర్చొని ఉంటారు. లక్ష్మి బాయికి తొమ్మిది నాణాలు ఇచ్చిన తరువాత బాబా ఇలా అంటారు " మసీదులో తనకు బాగాలేదని, తనను రాతితో కట్టిన బూటీ మేడలోకి తీసుకుపోయిన బాగుండునని చెప్పారు. ఇలా అంటూ భయ్యాజీ మీదకు ఒరిగి ప్రాణములను విడుస్తారు.

నిమోన్కర్కు చెప్పగా, ఆయన బాబా నోటిలో కొంచెం నీరు పోస్తే అది కాస్తా బయటకు కారిపోతుంది. అప్పుడు ఆయన దేవా! అనగా బాబా మెల్లగా "ఆ" అంటారు. ఇక తరువాత తమ భౌతిక శరీరం వదిలివేస్తారు.

షిర్డీ అంతా బాబా మహాసమాధి చెందిన వార్త పోకి

# రెడ్డి జాగృతి - చందా వివరాలు

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారథి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐక్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/- 3 సంవత్సరాలు - రూ. 1000/- (పోస్టల్ ఛార్జీలు )

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు.

## రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న " రెడ్డి జాగృతి " మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

### రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.

2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.

4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.

5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి.

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడి : editorreddyjagruthi@gmail.com




Shot on OnePlus
By BMR







